విశాఖపట్టణం
ఆదివారం 28 సెప్టెంబర్ 2025

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 239 వెల: రూ.5/- పేజీలు: 12

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# 16న రాష్ట్రానికి మోడీ

### కర్నూలులో బాబు, పవన్ తో రోడ్ షో

### పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**అమరావతి, జయజయహే :**

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. పర్యటనలో భాగంగా మొదటగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటిస్తారు. నంద్యాల జిల్లాకు వస్తున్న ప్రధాని మోదీ శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం కర్నూలులో ..మిగతా 2లో



## విజయ్ ప్రచార సభలో

# తొక్కిసలాట

# 38 మంది మృతి

### తమిళనాట టీవీకే ప్రచార ర్యాలీలో ఘటన

### మృతుల సంఖ్య పెరిగే అవకాశం

### హీరో విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి

### మరణించిన వారిలో కార్యకర్తలతో పాటు చిన్నారులు

### బాధితులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని స్టాలిన్ ఆదేశాలు



2

# అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవలో..

### ఒక్కో డ్రైవర్‌కు రూ.15 వేల ఖాతాల్లో జమ

### అర్హులైన వారందరికీ వర్తింపు

### సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

అక్టోబర్ 4న ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ పథకానికి 'ఆటో డ్రైవర్ల సేవలో' అని పేరు పెట్టినట్లు సీఎం తెలిపారు. ఒక్కో డ్రైవర్‌కు రూ.15 వేల చొప్పున ప్రతి ఏటా అందిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3.20 లక్షల దరఖాస్తులు వచ్చాయని, అందులో 2,90,234 మందిని అర్హులుగా గుర్తించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 'ఆటోడ్రైవర్ సేవలో' పథకం కోసం రూ.435 కోట్ల ఖర్చు చేయనున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో హామీలపై చర్చ సందర్భంగా శాసనసభలో సీఎం చంద్రబాబ ఈ ప్రకటన చేశారు. 'ఆటోడ్రైవర్ సేవలో..' పథకం కింద ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఈ సాయం అందించనున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా సాయం అందించాలని సర్కార్ నిర్ణయించింది.. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టం వాటిల్లుతోందని డ్రైవర్ల విజ్ఞప్తి మేరకు చంద్రబాబు సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. పేదల సంక్షేమానికి కూటమి సర్కార్ కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అప్పట్లో దీపం పథకం కింద 52 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఇప్పుడు ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఇందు కోసం ఇప్పటి వరకు రూ.1,700 కోట్లు ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. వివిధ పథకాల కింద మహిళలను ధనవంతులుగా చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.


# అమరావతిలో లా వర్సిటీ

### గవర్నర్ సూచనల మేరకు ఏర్పాటు

### మంత్రి లోకేశ్ అసెంబ్లీలో ప్రకటన

**అమరావతి,జయజయహే**

రాజధాని అమరావతిలో భారత అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని (ఐఐయూఎల్ఈఆర్) ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. భారత బార్ కౌన్సిల్ ట్రస్ట్‌కు చెందిన న్యాయ విద్య, పరిశోధనకు అమరావతిలో ఐఐయూఎల్ఈఆర్ స్థాపనకు సంబంధించిన బిల్లును శాసనసభలో మంత్రి ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్‌కు ఐఐయూఎల్ఈఆర్ మంజూరు చేయించారని చెప్పారు. దీనిపై ప్రత్యేక చొరవను చూపిన గవర్నర్?కు ఆంధ్రుల తరఫున ధన్యవాదాలను తెలిపారు. ఈ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 55 ఎకరాలను కేటాయించిందని వివరించారు. ఇందులో చదరపు మీటరుకు ..మిగతా 2లో






## అసెంబ్లీ నిరవధిక వాయిదా

2




# ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ ఫ్రీ జర్నీ

### మహిళలకు కూటమి మరో కానుక

### కసరత్తు చేస్తున్న ఆర్టీసీ

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ప్రయాణ సదుపాయం 'స్త్రీశక్తి పథకం' మరింత విస్తరించబోతోంది. ఇప్పటివరకు సాధారణ సర్వీసుల్లో మాత్రమే అమలవుతున్న ఈ పథకాన్ని, త్వరలో ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. తాడిపత్రి ఆర్టీసీ డిపోను పరిశీలించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాల మధ్య నడిచే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మొత్తం 1,050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే సేవలోకి తీసుకురాబోతున్నామని చెప్పారు. వీటిలో 300 తిరుపతికి, మిగిలిన 700 బస్సులు రాష్ట్రంలోని 13 ప్రాంతాలకు కేటాయించనున్నట్లు వివరించారు. స్త్రీశక్తి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రతిరోజూ లక్షలాది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. పెరుగుతున్న డిమాండ్‌ను ..మిగతా 2లో

# ఆ లెటర్ చిరంజీవి రాసిందేనా!

### అధికారిక సోషల్ వేదికల్లో కానరాని పోస్టు

### లెటర్ హెడ్ మీద కూడా రాయని వైనం

### అలాగని ఫేక్ లేఖ అని ఖండనా లేదు

### కొనసాగుతున్న రాజకీయ దుమారం

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

అసెంబ్లీలో కామినేని, బాలకృష్ణల మాటల్లో చిరంజీవి ప్రస్తావన రావడం, దానిపై చిరంజీవి స్పందన అంటూ ఓ లెటర్ వైరల్ కావడం జరిగిపోయింది. అయితే ఆ లెటర్ మెగా కాంపౌండ్‌లోని ఏ అధికారిక మీడియా, సోషల్ మీడియాల నుంచి సర్క్యూలేట్ కాలేదు. కనీసం చిరంజీవి లెటర్ ప్యాడ్ మీద కూడా రాలేదు. అది చిరంజీవి రిలీజ్ చేయలేదు. ఆయన టీం అధికారికంగా రిలీజ్ చేసినట్లుగా కూడా చెప్పడం లేదు. చిరంజీవి సోషల్ మీడియా ఖాతాల్లో లేదా మరో చోట ఎక్కడా కనిపించడం లేదు. అందుకే ఇప్పుడు ఆ లెటర్ చిరంజీవి రాయలేదన్న ప్రచారం ఊపందుకుంటోంది. బాలకృష్ణను విమర్శిస్తూ.. జగన్ ..మిగతా 2లో



## కామినేని వ్యాఖ్యలు

# రికార్డుల నుంచి తొలగింపు



### తన వ్యాఖ్యలు ఉపసంహరించాలన్న ఎమ్మెల్యే


### వివాదం సద్దుమణిగిందని స్వాగతించిన జనసేన

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

అసెంబ్లీలో సినీ పరిశ్రమపై జరిగిన చర్చలు రాజకీయ, సినిమా వర్గాల్లో తీవ్ర వివాదానికి దారితీశాయి. బీజేపీ ..మిగతా 2లో

# కృష్ణా, గోదావరి ఉగ్రరూపం

### ప్రమాదకర స్థాయికి చేరికలు



2

# విజయ్ ప్రచార సభలో తొక్కిసలాట





**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 38 మంది మృతి చెందినట్టు సమాచారం. మృతుల్లో 8 మంది చిన్నారులు, 16 మంది మహిళలు ఉన్నట్లు గుర్తించారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు.

### ప్రధాని మోదీ సంతాపం..

తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. "కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నా" అని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున సీఎం స్టాలిన్ పరిహారం ప్రకటించారు. ఆదివారం ఆస్పత్రికి వెళ్లి బాధితులను స్టాలిన్ పరామర్శించనున్నారు.




# ఆ లెటర్ చిరంజీవి రాసిందేనా!

**మొదటి పేజీ తరువాయి...**

అవమానించలేదని చెప్పేలా ఉన్న లెటర్ ను చిరంజీవి అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేయలేదు. ఓ వీడియో కూడా రిలీజ్ చేయలేదు. తాను విదేశాల్లో ఉన్నందున ఈ లేఖ విడుదల చేస్తున్నానని ఆయన అదే లేఖలో వివరణ ఇచ్చారు. ఇదంతా కాస్త ఎబ్బెట్టుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ చిరంజీవే రాసి ఉంటారని అనుకున్నారు. కానీ ఆయన స్పందించలేదు. అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేయలేదు. మరో వైపు చిరంజీవి పేరుతో లెటర్ వచ్చిన వెంటనే మీడియాలో, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ లేఖకు చిరంజీవికి సంబంధం లేకపోతే వెంటనే చిరంజీవి ఎలాంటి వివరణ ఇవ్వలేదని ఆయన పీఆర్ టీం ఖండించేవారు. కానీ అలాంటి ఖండనలు రాలేదు. అలాగని ఆయనే రాశారని కానీ స్పష్టత రాలేదు. ఇప్పటికీ ఆ సందేహం అలాగే ఉంది. ఇది కూడా ఓ వ్యూహం అనుకోవాలేమో కానీ.. ఇప్పటికైతే .. బాలకృష్ణ,కామినేని వ్యాఖ్యల్ని తాము ఖండించామని ఎలాంటి సమాచారం లేదు.అదే సమయంలో ఆ లేఖ చిరురాశారని కూడా కన్ఫర్మ్ చేయడం లేదు.

లేఖలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండించడమే కాదు.. జగన్ మోహన్ రెడ్డి అవమానించలేదని చెప్పడం చాలా మందికి అనుమానాలు రేకెత్తిస్తోంది. జగన్ మోహన్ రెడ్డి ..మెగాస్టార్ ను అవమానించారనేది అందరికీ తెలిసిన విషయమని .. పవన్ కల్యాణ్ కూడా చాలా సార్లు అదే విషయం చెప్పారని గుర్తు చేస్తున్నారు. రోలను తీసుకుని చిరంజీవి వచ్చినప్పుడు గేటు బయట కార్లు ఆపి ఇంట్లోకి నడిపించారు. సమావేశానికి చాలా సేపు రాలేదు. చిరంజీవితో బతిమాలించుకుని ఆ వీడియో విడుదల చేశారు. అదంతా వైరల్ అయింది. కానీ తనను గౌరవంగా చూశారని..తాను అందరితోనూ అలాగే ఉంటానని ఆ లేఖలో ఉండటం మాత్రం చాలా అనుమానాస్పదంగా ఉంది. అందుకే ఎక్కువ మంది ఆ లేఖ చిరంజీవి నుంచే వచ్చిందా అని ఆరా తీయడం ప్రారంభించారు. అయితే అసెంబ్లీలో జరిగిన వివాదంతో చిరంజీవి పేరు ప్రస్తావనకు వచ్చింది కాబట్టి దానిపై స్పందిస్తే ఎక్కువ ప్రచారం జరుగుతుందని.. ఇలా ప్రత్యేక వ్యూహం ద్వారా ఖండన ప్రకటన ఇస్తే సరిపోతుందని భావించినట్లుగా తెలుస్తోంది. అందుకే ఇలా ఈ లేఖపై చర్చలు అలా కొనసాగనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పనిని వాయిదా వేయరాదు !
### (ఆధ్యాత్మికం)



పనిని వాయిదా వేయడం సరికాదు. ఆజ్ కా కామ్ ఆజ్ కరో..కల్ కాక కామ్ ఆజ్ కరో అని పెద్దలు చెప్పారు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వృథం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచు కోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

# అమరావతిలో లా వర్శిటీ



**మొదటి పేజీ తరువాయి...**

రూపాయి చొప్పున 60 ఏళ్ల పాటు లీజుకు కేటాయించినట్లు అన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలను ప్రారంభించే విధంగా చర్యలను తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తెలియ జేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు. ఇందులో దాదాపు 20 శాతం సీట్లు రాష్ట్రంలోని వారికే ఇవ్వాలని బిల్లులో పొందుపరిచామని తెలిపారు. కేవలం న్యాయ విద్య కోసమే కాకుండా పరిశోధనలకు కేంద్రంగా ఈ విశ్వవిద్యాలయాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం విధించిన నిబంధనల కారణంగా ఏపీకి ప్రైవేటు విశ్వవిద్యాలయాలు రాకుండా పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్లి పోయాయని మంత్రి లోకేశ్ విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా లోకేశ్ సభలో మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన విద్య, పరిశోధనలు, పారిశ్రామిక ఆధారిత విద్య లక్ష్యంగా 2016లో అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీ యాక్ట్ తెచ్చిందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అనుమతించాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో 14 ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వచ్చాయని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనాలోచితంగా టాప్-100 గ్లోబల్ వర్సిటీలతో కంపల్సరీ జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉంటేనే అనుమతించాలనే నిబంధనను విధించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచంలో ఉన్న విశ్వవిద్యాలయాలను ఏపీకి రప్పించాలన్న ఉద్దేశంతోనే జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని లోకేశ్ వెల్లడించారు.

# కామినేని వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగింపు

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మూలం అయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మెగాస్టార్ చిరంజీవి తదుపరి సినిమా ప్రముఖులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి వెళ్లినప్పుడు అవమానం చేశారని కామినేని అసెంబ్లీలో చెప్పిన అంశంతో సమస్య ప్రారంభమయింది. జగన్ ను చిరంజీవి నిలదీశారని కామినేని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలకు నందమూరి బాలకృష్ణ ఘాటుగా స్పందించారు. అక్కడ జగన్ ను ఎవరూ నిలదీయలేదన్నారు. చిరంజీవి కూడా బాలకృష్ణ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చినట్లుగా ఓ లేఖ వైరల్ అయింది. ఈ వివాదానికి కారణం అయిన కామినేని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించమని స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లకు శనివారం అధికారికంగా అభ్యర్థించారు. అధికారిక ప్రక్రియతో వాటిని తొలగిస్తారు. దీనిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు 'మంచి పరిణామం' అంటూ స్వాగతించారు. ఈ అంశంపై జనసేన ఎమ్మెల్యేలు కూడా స్పందించారు. జనసేన ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. సభలో కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత పరిణామాలు అందరూ చూశారన్నారు. సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడటం సరికాదనే అభిప్రాయంతో ఎమ్మెల్యే కామినేని ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరడం మంచి సంప్రదాయమన్నారు. కామినేని ఆరోజు చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారని..సభలో ప్రజా సమస్యల మీద మాట్లాడానికి మాత్రమే తమకు సమయం ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం రాష్ట్ర ప్రజల కోసం, అభివృద్ధి కోసం మాత్రమే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. కామినేని చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ హీరోలను అవమానించినట్లుగా ఉండటమే కాదు.. టాలీవుడ్ అగ్రహీరోల్లో ఒకరయిన బాలకృష్ణ కూడా కూడా ఖండించడంతో వివాదం అందకంతకూ పెరిగిపోయింది. ఈ క్రమంలో జగన్ పాలనలో పోలీసులు డిప్యూటీ స్పీకర్ రఘురామను కూడా హింసించారంటూ.. చెప్పే క్రమంలో ఇచ్చిన ఓ పోలిక క్షుద వివాదాస్పమయింది. ఇలా అన్ని విషయాల్లోనూ.. కామినేని శ్రీనివాస్ ప్రసంగం ఇబ్బందికరంగా మారడంతో..చివరికి ఆయన తన ప్రసంగంలో ఉన్న అభ్యంతరకమైన వాటన్నిటినీ రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. చిరంజీవి అంశం ప్రస్తావనకు రావడం.. జనసేన వర్గాలకు కూడా నచ్చలేదు. సభలో లేని వ్యక్తుల గురించి ప్రస్తావించకూడదని భావిస్తున్నారు. ఈ వివాదం పెరగకుండా ఉండాలంటే.. ఆ మాటల్ని ఉపసంహరించుకుంటే సరిపోతుదంని నిర్ణయానికి వచ్చారు. బీజేపీకి చెందిన ఎమ్మెల్యే అయిన కామినేని.. కూటమి నేతల నుంచి వచ్చిన సలహా మేరకు వెంటనే తన మాటల్ని ఉపసంహరించుకున్నారు.



# అసెంబ్లీ నిరవధిక వాయిదా

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఎనిమిది రోజులపాటు జరిగాయి అసెంబ్లీ సమావేశాలు. 23 బిల్లులు సభలో ప్రవేశపెట్టామని.. అన్ని బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని పేర్కొన్నారు. మూడు బిల్లులు ఉపసంహరణ చేశామని వెల్లడించారు. అసెంబ్లీలో ఆరు అంశాలపై లఘుచర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో శాసనసభ నిరవదిక వాయిదా వేశామని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడిన అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజులను కలిశారు సీఎం చంద్రబాబు. అసెంబ్లీ సమావేశాలు జరిగిన తీరుపై కాసేపు మాట్లాడుకున్నారు స్పీకర్, సీఎం. అసెంబ్లీలో సభ్యుల సదుపాయాలపై కమిటీ చేసిన సూచనలను సీఎంకు వివరించారు స్పీకర్. అనంతరం అసెంబ్లీలో శాసనసభ్యుల గ్రూప్ ఫొటోను సీఎంకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ అందజేశారు.

# ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ ఫ్రీ జర్నీ

**మొదటి పేజీ తరువాయి...**

దృష్టిలో పెట్టుకుని అన్ని బస్టాండ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సీట్లు వంటి సదుపాయాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. తాడిపత్రి బస్టాండు తనిఖీ సమయంలో పైకప్పు సమస్యలు గమనించిన ఆయన.. వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే కడప గ్యారేజీ, బస్టాండును ఆకస్మికంగా పరిశీలించి, సిబ్బందితో సమస్యలను తెలుసుకున్నారు. కడప బస్టాండు ప్రాంగణంలో రూ.1.30 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచే సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త వసతులను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఉచిత ప్రయాణాన్ని వినియోగించే మహిళలు ఎంతో క్రమశిక్షణతో ఉంటున్నారని అభినందించారు. ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, మెరుగైన మౌలిక వసతులతో రాష్ట్ర రవాణా సేవలను మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు.



# కృష్ణా, గోదావరి ఉగ్రరూపం


## ప్రమాదకర స్థాయికి చేరికలు

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మొదటి ప్రమాద హెచ్చరికలకు చేరువలో ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజీలు ఉన్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రాచలం వద్ద 44.9 అడుగుల నీటిమట్టం ఉండగా.. ధవళేశ్వరం వద్ద ఇన్, ఔట్ ఫ్లో 9.88 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం మరికొన్ని గంటల్లో 11 నుంచి 12 లక్షల క్యూసెక్కుల వరకు చేరే అవకాశం కనిపిస్తోంది. అటు, కృష్ణానది వరద పరవళ్లు తొక్కుతోంది. ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్, ఔట్ ఫ్లో 3.74లక్షల క్యూసెక్కులు ఉంది. 4.5 నుంచి 5 లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం చేరే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101కు ప్రజలు ఫోన్ చేయాలని సూచించారు. మరోవైపు నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

# 16న రాష్ట్రానికి మోడీ

**మొదటి పేజీ తరువాయి...**



నిర్వహించే రోడ్ షోలో సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మోదీ పాల్గొననున్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మరోవైపు ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు కావడంతో.. ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాలతో పాటు శ్రీశైలంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయనుంది.

# సాంఘిక పెట్టుబడి అభివృద్ధికి పునాది

**డా. పి.వి. రమేష్, రిటైర్డ్ ఐఏఎస్**

**విశాఖపట్నం, జయజయహే**

ప్రపంచ అనుభవాలను పరిశీలిస్తే సాంఘిక పెట్టుబడి ప్రభలంగా ఉన్న దేశాలే వేగంగా అభివృద్ధి చెందాయని, భారతదేశంలో ప్రజలను కులాలు, మతాల వారీగా విభజించడంతో త్వరిత గతిన అభివృద్ధి చెందలేకపోతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా. పి.వి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన చేయూత ఫౌండేషన్ ప్రారంభోత్సవ సభకు డా. పి.వి. రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. డా. పి.వి. రమేష్ ప్రసంగిస్తూ 1990లో భారతదేశం, చైనా తలసరి ఆదాయం చేరో 330 డాలర్లు ఉండగా, నేడు చైనా 14800 డాలర్లకు చేరగా, భారతదేశం 2600 డాలర్లకే పరిమితమైందన్నారు. భారత సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడానికి చేయూత ఫౌండేషన్ లాంటి సంస్థలు ప్రధాన పాత్ర పోషించాలని, నైపుణ్యం గల విద్యను ప్రతిభ గల పేదలకు అందించాలని కోరారు. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ ద్వారా వేగవంతమైన అభివృద్ధిని సాధించగలమని, విద్య ప్రమాణాల ద్వారానే అలాంటి ప్రగతిని సాధించగలమన్నారు. పౌరసత్వ స్ఫూర్తి కుల మతాలకు అతీతంగా ఎదగాలని, దేశాన్ని ముందుకు నడిపించే రోల్ మోడల్స్ నేడు కరువయ్యారని ఆవేదన వ్యక్త పరిచారు. దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న గొప్ప మానవతావాది డా. బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి చేయూత ఫౌండేషన్ ను ప్రారంభించి ప్రసంగించారు. నేటి విద్యా సంస్థలు నైపుణ్యాలను అందించకుండా డిగ్రీలను



తయారుచేసి ఉత్పత్తి కేంద్రాలుగా కొనసాగుతున్నన్నాయన్నారు. అత్యున్నత ప్రతిభ గలిగి అతి పేదరికాన్ని అనుభవిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసుకుని వారు స్థిర పడే వరకు చేయూతనివ్వాలని కోరారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ అధ్యక్షులుగా డా. పి.వి. రమేష్ , ఐఏఎస్ రిటైర్డ్, కార్యదర్శిగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఉపాధ్యక్షులుగా డొక్కా మాణిక్య వరప్రసాద్, కోశాధికారిగా కె.ఎస్. లక్ష్మణరావు తో పాటు మరో 9 మంది సేవాతత్పరులతో చేయూత ఫౌండేషన్ ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కృషి చేస్తున్న సేవా సంస్థలన్నిటినీ ఐక్యపరిచి వాటి అనుభవాలను పంచుకుంటూ ఐక్యంగా కృషి చేస్తామన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పాప పుణ్యాల పరిధి దాటి దాతృత్వం వైపు అడుగులు వెయ్యాలని కోరారు. విద్య, పరిశోధనలపై పెట్టుబడులు పెరగాలన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ విద్య, వైద్యం పూర్తిగా ప్రభుత్వ రంగంలో కొనసాగాలని, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 90 శాతం మంది అణగారిన వర్గాల విద్యార్థులే చదువుతున్నారన్నారు. నాడు భూములకు ప్రాధాన్యత ఉండగా, నేడు విజ్ఞానానికి ప్రాధాన్యత పెరుగుతుందని, ప్రతి బిడ్డ విజ్ఞాన జ్యోతులను వెలిగించ గలిగితే భారత సమాజం అత్యున్నత స్థాయికి ఎదుగుతుందన్నారు. చేయూత ఫౌండేషన్ ప్రతిభ గల పేద విద్యార్థులను గుర్తించి ఆదుకుంటుందన్నారు. ప్రముఖ వైద్యులు డా. అలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ సమాజంలోని అసమానతలను తగ్గించడానికి పేదలకు నాణ్యమైన, నైపుణ్యం గల విద్య అందించాలని ఆ దిశగా చేయూత ఫౌండేషన్ కృషి జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ టి.జె.పి.ఎస్. కళాశాల సెక్రటరీ కె.వి .బ్రహ్మం, కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, కౌండిన్య ఐఏఎస్ వ్యవస్థాపకులు డాఎం ఇ.వి. నారాయణ, ప్రముఖ విద్యా వేత్త కన్నా మాస్టర్ పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.



## అనకాపల్లి సబ్ జైలుని సందర్శించిన న్యాయమూర్తి విజయలక్ష్మి

**అనకాపల్లి, జయజయహే**

అనకాపల్లి పట్టణంలో గల సబ్ జైలు 12వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ విజయలక్ష్మి సందర్శించడం జరిగింది. మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఆమె జైల్లో ఉన్న సమస్యలపై ఆరా తీయడం జరిగింది అక్కడ ఖైదీలకు అందిస్తున్న ఆహారం జైల్ల గదిలో పరిశుభ్రత వంటి వాటిని అక్కడ ఖైదీలను అడిగి ఆమె తెలుసుకున్నారు అలగే అధికారులకు పలు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జైల్లో ఖైదీలకు సమస్యలు లేకుండా చూడాలని ఉచిత న్యాయ సాయం కోరితే ఖైదీలకు కల్పిస్తామని అధికారులకు తెలియజేయడం జరిగింది. వీరి వెంట జైలు సూపరిడెంట్ కిరణ్ న్యాయ సహాయకులు సాయిరాం, తులసీరామ్ ఎం ఎల్ ఎస్ సి ప్రతినిధి సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## పేద బాలికకు ఉచితంగా సైకిల్ అందించిన జి కె ట్రస్ట్

**జంగారెడ్డిగూడెం, జయజయహే**

స్థానిక పదవ వార్డ్ లో జీ కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గణిత ఆనంద ప్రసాద్ ట్రస్ట్ ఆవిర్భావం తర్వాత రెండో సేవా కార్యక్రమం శనివారం నిర్వహించారు. బాలికా విద్యకు ప్రోత్సాహంలో భాగంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కోట్ల వైష్ణవి అనే బాలికకు ఆనంద ప్రసాద్ మిత్రుడు ఒడుపు రామాంజనేయులు తన సతీమణి నాగమణి పేరున సైకిల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ విద్య అనే వెలుగుకు పేదరికం అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతిభా వంతు రాలైన విద్యార్థిని వైష్ణవి పాఠశాలకు వెళ్లి రావడానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో తమ వంతు సహాయం అందించాం అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న కౌన్సిలర్ తెలంగారపు జ్యోతి ట్రస్ట్ ను అభిందించి దాత కు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తెలగారపు ఆనంద్, సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్, రొంగల దేవీప్రసాద్,బవిరిశెట్టి హనుమాన్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ, పురస్కార అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చొక్కాకుల

**విశాఖపట్నం, జయజయహే**

మురళీనగర్ మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మురళీనగర్ ఆహ్వానం ఫంక్షన్ హాల్ లో ప్రతిభ పురస్కార అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు మెరిట్ సర్టిఫికెట్ మరియు మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్ పర్సన్ పీవీజి కుమార్, రొంగల జగన్నాథం, బోకం శ్రీనివాసరావు, చలమూరు అప్పల సత్యనారాయణ, 49 వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్రావు, సంఘ అధ్యక్షులు పాసెల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి



వెన్నెల సూర్యనారాయణ మరియు సంఘ సభ్యులు, ఇతర వెలమ ప్రతినిధులతో కలిసి పాల్గొన్న చొక్కాకుల వెంకటరావు.



ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నుండి వచ్చిన నాయకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిరంజీవికి నాగబాబు-పవన్‌లు తమ్ముళ్ళా! తోముళ్లా!

**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, జయజయహే:**

చిరంజీవి అన్న అని చెప్పుకోవటాని నాగబాబు - పవన్ లు గర్వాంగా ఫీల్ అవ్వొచ్చును. నాగబాబు - పవన్ లు తమ్ముళ్లు అని చెప్పుకోవటానికి చిరంజీవి నేడు ఎలా ఫీల్ అవుతారని రాష్ట్రీయ ?ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన రాజమండ్రి మీడియా కు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ అందమైన జీవితాన్ని నాగబాబు - పవన్ లకు ఇచ్చిన చిరంజీవి ని అసెంబ్లీ సాక్షిగా అవమానించిన బాలకృష్ణ ను ఖండించలేని తమ్ముళ్లు వుండి లేనట్టేనా అన్నారు. ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని హొటల్ వైశ్రాయ్ వద్ద సొంత కుటుంబం సాక్షిగా చెప్పులు, వాటర్ బాటిల్స్ తో దాడి జరిపించి అవమానించారని, నేటి రాజకీయ బిక్ష , ఈ భోగాలు కల్పించిన అన్న చిరంజీవి కి అసెంబ్లీ సాక్షిగా జరిగిన అవమానాన్ని ఖండించలేని బలహీనత లతో తమ్ముళ్లు నాగబాబు - పవన్ కళ్యాణ్ లు



వుండి ఉన్నట్టా ! లేనట్టా !! అని ప్రశ్నించారు. చిరంజీవి ప్రతిష్ట కన్నా నాగబాబు - పవన్ లకు రాజకీయ పదవులు ముఖ్యంగా మారాయని, నాడు ఎన్టీఆర్ కు జరిగినది అవమానం అయితే నేడు చిరంజీవికి జరిగినది ద్రోహం కాదంటారాఅని అన్నారు .

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఈ అవమానాన్ని ముక్త కంఠంతో రాజకీయాలకు అతీతంగా ఖండించాలని పిలుపు ఇచ్చారు. మా " రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ " అసెంబ్లీ సాక్షిగా చిరంజీవికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. నాగబాబు - పవన్ కళ్యాణ్ లకు చిరంజీవి పై ప్రేమకన్నా బాలకృష్ణ తో భయమే వెంటాడుతున్నట్టుగా కనపడుతుందని, ఏది నిజమో ఇప్పటికైనా నాగబాబు - పవన్ లు నోరు మెదపాలని డిమాండ్ చేశారు. రాజకీయాలు నేడు ఉంటాయి , రేపు పోతాయి కాని అన్నయ్య చిరంజీవి శాశ్వతం అనే లాజిక్కు నాగబాబు - పవన్ లు ఎలా మిస్ అవుతున్నారన్నారు. ఎన్టీఆర్ ను దురదృష్టం వెంటాడితే చిరంజీవి ని అదృష్టం అనే రూపంలో శాపం వెంటాడుతుందా ! తరువాత నాగబాబు - పవన్ లు ఎన్ని క్షమాపణలు చెప్పినా చిరంజీవికి మాత్రం తమ్ముళ్లు సాక్షిగా వెల కట్టలేని అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. అసెంబ్లీ కి ఎట్టి సంబంధం లేని చర్చను బాలకృష్ణ వ్యూహత్మకంగా మెగా కాంపౌండ్ లో చిచ్చు పెట్టి నట్టుందని, ఈ రచ్చను అవసరార్థం ఏ పార్టి వారైనా తెరపైకి తెవొచ్చుని. ముగించ వచ్చునన్నారు. అసెంబ్లీ సాక్షిగా చిరంజీవి కి జరిగిన అవమానం నాగబాబు - పవన్ లకు రెండవ రాజకీయ బిక్ష పెట్టిన పిఠాపురం ప్రజల ప్రతిష్ట కు ఆత్మగౌరవానికి ప్రతీకగా మారిందని నాగబాబు - పవన్ లు వివరణ ఇవ్వకపోతే గడ్డు పరిస్తితులు తప్పవని హెచ్చరించారు.



## దేవి నవరాత్రుల్లో భాగంగా అన్న సమారాధన

**ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ**

**అనకాపల్లి, జయజయహే**

గవరపాలెం శతకం పట్టు లో నెలకొల్పబడిన దుర్గ దేవి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ అమ్మవారిని దర్శించి కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఆయనకు దుస్సాలువతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందించడం జరిగింది ఆలయం బయట ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మాలాధారణం భవానీలకు మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్న సమారాధన ఆయన చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ పాలకవర్గ సభ్యులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూకంబిక అమ్మవారిని దర్శించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో షేక్ అయేషా దంపతులు

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక గవరపాలెం వెలసిన ఉత్తరాంధ్ర వేల వేల్పు నూకాంబిక అమ్మవారిని దర్శించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో షేక్ ఆయేషా దంపతులు వీరికి ఆలయ రాచ మర్యాదలతో ఆలయ పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. దేవీ నవరాత్రులు భాగంగా ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన మన్య పాశుపత హెూమం ,అభిషేకం లో వీరు పాల్గొన్న అనంతరం వీరిని ఆలయ వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించ సత్కరించడం జరిగింది అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన అట్లూరి లజపతి రామ్ నాగజ్యోతి దంపతులు మదునూరి రవణ రాజు సాయి కుమారి దంపతులు ఈ అన్న సమారాధన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ కేవెల్ సుధారాణి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పేల నాగ శ్రీను గొల్ల బాబు ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీని గ్రేడ్.2గా వర్గోన్నతి చెయ్యాలి

**ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి పత్రం ఇచ్చిన తెదేపా నాయకులు**

**జంగారెడ్డిగూడెం,జయజయహే**

దిన దినదినాభివృద్ధి చెందుతూ ఏలూరు జిల్లా ఏజెన్సీ, మెట్ట ప్రాంత కూడలిగా వాణిజ్య కేద్రంగా ఉన్న జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని గ్రేడ్-2 నుండి గ్రేడ్-1 గా అప్ గ్రేడ్ చెయ్యాలని సీనియర్ తెలుగు దేశం నాయకులు కోరారు. ఈ మేరకు అమరావతి సచివాలయం లో స్థానిక చింతలపూడి శాసన సభ్యుడు సొంగా రోషన్ కుమార్ ద్వారా మున్సిపల్ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ని కలసి వినతి పత్రం అందించారు.జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్.. పట్టణ నాయకులు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ, బొబ్బర రాజ్ పాల్ కుమార్ పాల్గొన్నారు. సుమారు పదేళ్ల నుంచీ గ్రేడ్. 2 మున్సిపాలిటీగా ఉన్న ఈ కేంద్రం జనాభా దృష్ట్యా ఏనాడో గ్రేడ్. 1స్థాయికి చేరిందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇక్కడి ప్రజా అవసరాలు గుర్తించి మున్సిపాలిటీని అప్ గ్రేడ్ చెయ్యాలని కోరారు.రాబోయే మున్సిపాలిటీఎన్నికలనాటికీ గ్రేడ్. 1,గా ప్రకటించి ప్రజా భీష్టాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.



# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

### సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి

### గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన

రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు.

# మూసీ విశ్వరూపం!



ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్‌ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్‌ఎస్ రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్‌ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు.

ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.



# నవరాత్రి ఏడవ రోజు-కాళరాత్రి దేవి

(సి.హెచ్.ప్రతాప్)



నవరాత్రి ఆరాధనలో ఏడవ రోజు కాళరాత్రి దేవికి అంకితం చేయబడింది. ఈ రూపం నవదుర్గలలో అత్యంత ఉగ్రమైనది, అయినా భక్తులకు శుభాన్ని, అభయాన్ని ప్రసాదించే శక్తి స్వరూపిణి. ఈమె చీకటికి, కాలానికి అధిష్ఠాన దేవత. కాళరాత్రి అనే పేరు... అజ్ఞానం, భయం, దుష్టశక్తులనే చీకటిని నాశనం చేసే శక్తిని సూచిస్తుంది. కాబట్టి ఈ రోజు అంధకారం, భయం, అజ్ఞానం నుండి విముక్తి కోసం అంకితమైనది.

ఆధునిక సమాజంలో కూడా ఈ ఆరాధన ప్రాధాన్యం చాలా ఉంది. ఒక సర్వే ప్రకారం, నవరాత్రి పర్వదినాల్లో ఏడవ రోజున, దేశవ్యాప్తంగా దాదాపు 2.5 కోట్లకు పైగా భక్తులు కాళరాత్రి దేవిని పూజిస్తారని అంచనా. ముఖ్యంగా తూర్పు భారతదేశంలోని పశ్చిమ బెంగాల్ (బెంగాల్ కాళీ పూజ), ఒడిశా, బీహార్ రాష్ట్రాలలో ఈ రోజు ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఈ రోజున భక్తులు, ముఖ్యంగా ఆపదల్లో ఉన్నవారు, తమ కష్టాల నుండి ఉపశమనం పొందడానికి, శని గ్రహ దోషాల నివారణ కోసం ప్రత్యేక పూజలు చేస్తారు.

కాళరాత్రి దేవి గాడిద (గార్దభం) ను వాహనంగా కలిగి, నాలుగు చేతులతో దర్శనమిస్తారు. ఆమె కుడి చేతులు అభయ, వరద ముద్రలలో ఉండగా, ఎడమ చేతులలో ఇనుప ముల్లు (ముళ్ల గద), ఖడ్గం ఉంటాయి. ఈ రూపం భయంకరంగా కనిపించినా, భక్తులకు ఎల్లప్పుడూ శుభాన్ని ప్రసాదిస్తుంది కాబట్టి ఈమెను శుభంకరి అని కూడా పిలుస్తారు. ఈమె ఆరాధన ద్వారా భక్తులకు ఒక స్ఫూర్తి లభిస్తుంది - మనలోని అజ్ఞానాన్ని, అహంకారాన్ని నిర్మూలించాలి.

పురాణ కథల ప్రకారం, రక్తబీజుడు అనే రాక్షసుడిని సంహరించడానికి అమ్మవారు ఈ రూపాన్ని ధరించారు. రక్తబీజుడి రక్తం నేలపై పడిన ప్రతిసారీ వేలాది మంది కొత్త రాక్షసులు ఉద్భవించేవారు. అప్పుడు కాళరాత్రి దేవి ఉగ్రరూపం ధరించి, రక్తబీజుడి రక్తాన్ని నేలపై పడకముందే తాగివేసి, అతడిని అంతమొందించింది. ఈ కథ సమాజానికి ఒక నిరంతర సందేశం - అన్యాయం లేదా చెడు ఆలోచనలు (రక్తబీజుడి రక్తంలా) విస్తరించకముందే, వాటిని మొదట్లోనే నాశనం చేయాలి.

భక్తులు ఈ రోజు నీలం లేదా నలుపు రంగు పూలతో, నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి అమ్మవారిని ఆరాధిస్తారు. తాజా గణాంకం ప్రకారం, నవరాత్రి సమయంలో తాంత్రిక, శాక్తేయ సంప్రదాయాలు పాటించే ఆలయాలకు ఏడవ రోజున 60 ఎక్కువ మంది పండితులు, ఆరాధకులు హాజరవుతారు. ఈ ఆరాధన కేవలం మతపరమైనదే కాకుండా, మానసిక స్థైర్యాన్ని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే శక్తినిచ్చే సాధనగా నిలుస్తోంది.

**శ్లోకం 1**

ఏకవేణీ జపకర్ణపూరా నగ్నా ఖరాస్థితా లంబోష్ఠీ
కర్ణికాకర్ణీ తైలాభ్యంక్త శరీరాని వామపాదోల్ల సల్లోహలతా
కంటకభూషణా వర్ధనమూర్ధ్వజా కృష్ణా కాళరాత్రిర్భయంకరీ

అర్థం: ఒకే జడ, జపమాల చెవులకు ఆభరణంగా కలది, దిగంబరురాలు, గాడిదపై ఆసీనురాలు, వేలాడే పెదవులు, చెవులకు కర్ణికలు ధరించినది, నూనె పూసిన శరీరం కలది, ఎడమ పాదం క్రింద ఇనుప ముల్లు, కంటకభూషణాలను ధరించినది, పైకి లేచిన జుట్టు, నల్లని శరీర కాంతి కలది, భయాన్ని కలిగించే రూపం గల కాళరాత్రి దేవి! నీకు నా నమస్కారాలు. (ఈ శ్లోకం ఆమె రూపాన్ని వివరిస్తుంది.)

**శ్లోకం 2**

ఓం దేవి కాళరాత్రియై నమః

అర్థం: ఓ కాళరాత్రి దేవి! నీకు నా నమస్కారాలు. నీ దయచేత భక్తులు తమ భయాలు, కష్టాలు, శత్రువుల నుండి విముక్తి పొంది, శుభాన్ని పొందుతారు.

నవరాత్రి ఉత్సవాలలో ఏడవ రోజు అత్యంత శక్తివంతమైనదిగా పరిగణించబడుతుంది. ఈ పండుగ కాలంలో ఆధ్యాత్మిక పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుంది. 2024 నివేదిక ప్రకారం, ఈ ఏడవ రోజు ఉత్సవాలకు బెంగాల్, ఒడిశా ప్రాంతాలలోని శక్తి పీఠాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

కాళరాత్రి ఆరాధన భక్తులకు నేర్పే పాఠం - ధైర్యం, సత్యం అనేవి భయం కంటే గొప్పవి. అజ్ఞానం, భయం అనే చీకటిని పారద్రోలి, జీవితంలో సాత్విక శక్తిని నింపుకోవడానికి ఈ అవతారం స్ఫూర్తినిస్తుంది. ఈమె ఆరాధన ద్వారా దుర్మార్గాన్ని, దురదృష్టాన్ని తరిమివేసే శక్తిని భక్తులు పొందుతారు.



# వంటింట్లో నూనెల మంట

### పెరిగిన వంటనూనెల ధరలు

### అంతగా కనిపించని జిఎస్టీ ప్రభావం

పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. జిఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జిఎసటీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి.

దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.

# ఆక్రమణ దారులకు సెక్షన్ సెవెన్ నోటీసులు జారీ





**-మక్కువ తహాశీల్దార్ , కె భరత్ కుమార్**

**-ఆక్రమంగా నిర్మించిన షాపులకు విద్యుత్ కనెక్షన్లు కూడా మంజూరు చేసేశారు**

**-మక్కువ గ్రామపంచాయతీ నుండి పోర్జీ సంతకాలతో దృవ పత్రాలు జారీ చేసినట్టు బోగట్టా.?**

**-విద్యుత్ శాఖ కూడా ఆక్రమిత షాపులకు ఏకంగా మీటర్లు ఏర్పాటు చేసిన వైనం**

**-జగనన్న కాలనీ సమీప బడ్డీలకు విద్యుత్ కనెక్షన్ లపై తహాశీల్దార్ విస్మయం.!**

**-ఆక్రమణ షాపులకు విద్యుత్ కనెక్షన్లు పై దర్యాప్తు కు పలువురు డిమాండ్**

మక్కువ, జయజయహే

ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని షాపులు నిర్మించడంతో మక్కువ మండల తాహీశీల్దార్ కె భరత్ కుమార్ శనివారం నాడు తమ సిబ్బందితో పరిశీలించారు. ముందుగా జగనన్న కాలనీ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డును అనుసరించి నిర్మించిన షాపులను ఆయన పరిశీలించారు. తదుపరి చెముడు రోడ్డులో ఆర్ అండ్ బి రోడ్డును, ప్రభుత్వ చెరువును (వెంకట బైరసాగరం) ఆక్రమించి నిర్మించిన షాపుల నిర్మాణాలను ఆయన తన సిబ్బందితో పరిశీలించారు. భైర సాగరం ప్రాంతంలో ఏర్పాటుచేసిన ప్రతి షాప్ కి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడాన్ని ఆయన పరిశీలించారు. అంతేగాక ఇటీవల కాలంలో జగనన్న కాలనీలో నాలుగు షాపులు ఏర్పాటు చేయగా అందులో రెండు షాపులకు ఇప్పటికే విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం విశేషం. ప్రభుత్వ స్థలములో అక్రమంగా షాపులు నిర్మించడమే గాక, సదరు షాపులకు ఏకంగా విద్యుత్ కనెక్షన్లే మంజూరు చేయడం, మీటర్ల సైతం షాపులకు ఏర్పాటు చేయడంపై తహాశీల్దార్ విస్మయం చెందారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ హక్కుల చట్టం 1905 ప్రకారం , సెక్షన్ ఏడు నోటీసులను ఆక్రమణదారులకు జారీచేసున్నమని ఈ సందర్భంగా తహాశీల్దార్ కె భరత్ కుమార్ తెలిపారు. నోటీసులు జారీ చేసిన తదుపరి గడువులోపు అక్రమ నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భైరసాగరం ప్రదేశంలో అక్రమంగా నిర్మించిన షాపు నిర్వాహకులు రోడ్డుపై బోర్డులు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా , ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఈ సందర్భంగా పలువురు తాహాసిల్దార్ కి తెలిపారు. సాధారణంగా అన్ని సక్రమంగా ఉన్న ఒక గృహానికి విద్యుత్ మీటర్ మంజూరు చేయడానికి ఇటు పంచాయతీ అధికారులు , ఇటు విద్యుత్ శాఖ ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తారు. అటువంటిది ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి , అక్రమంగా రోడ్డుపై వరకు నిర్మించిన షాపులకు విద్యుత్ కనెక్షన్ మంజూరు పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ వ్యవహారంలో గ్రామపంచాయతీ తోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాత్ర ఉన్నట్టు వ్యవహారాన్ని బట్టి బహిర్గతమవుతుంది. అంతేకాకుండా విద్యుత్ కనెక్షన్ మంజూరుకు తొలి దశగా గ్రామపంచాయతీ నుండి దృవపత్రం మంజూరు చేయాల్సి ఉంది. అయితే అక్రమంగా నిర్మించిన షాపులకు గ్రామపంచాయతీ ఏవిధంగా ధ్రువ పత్రం మంజూరు చేసిందన్న దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామపంచాయతీ ధ్రువపత్రం ఫోర్జరీ సంతకాలతో కొంతమంది సదరు షాపుల నిర్వాహలకు ఇచ్చినట్టు తెలియ వచ్చింది. ఇందుకుగాను వేలాది రూపాయలు చేతులు మారినట్టు తెలిసింది. ఈ వ్యవహారంలో ఇటు గ్రామపంచాయతీ తోపాటు అటు విద్యుత్ శాఖ సిబ్బంది వేలాది రూపాయల ఆర్థించి , సదరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన షాపులకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసినట్టు బోగట్టా.! దీనిపై సంబంధిత శాఖల అధికారులు లోతుగా దర్యాప్తు సాగిస్తే.? మరిన్ని వాస్తవాలు వెలుగు చూడగలవని పలువురు కోరుతున్నారు. జగనన్న కాలనీ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించుకొని ఇప్పుడిప్పుడే అక్రమంగా నిర్మిస్తున్న షాపులను నియంత్రించకపోతే రానున్న రోజుల్లో భైరసాగరం పరిస్థితి దాపురిస్తుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారి యంత్రం జోక్యం చేసుకొని , జగనన్న కాలనీ సమీపంలో నిర్మిస్తున్న అక్రమ షాపుల నిర్మాణాలపై తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉ ండగా.. కొంతమంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి , తదుపరి సదరు స్థలాలను లేదా నిర్మించిన షాపులనూ లక్షలాది రూపాయలకు విక్రయించుకోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలోనే జగనన్న కాలనీ సమీపంలో కూడా కొంతమంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి , తదుపరి లక్షలాది రూపాయలకు అమ్మకాలు జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలియ వచ్చింది. ఈ అక్రమాల వ్యవహారంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరము ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

**పిర్యాదు చేసినా స్పందించని అధికారులు...**

**ఇబ్బంది పడుతున్న భక్తులు...**

ధవళేశ్వరం. జయజయహే

ధవళేశ్వరంలోని ప్రసిద్ధ రామపాదాల రేవు వద్ద ఓ రెండు అంతస్థుల ఇంటినుండి టాయిలెట్ల వాడకం నీరు సిమ్మెంటు రోడ్ పై పారుతూ సమీపంలోని రామపాదాల రేవు మెట్ల మీదినుంచి ప్రవహించి గోదావరి నీటిలో కలుస్తున్నది. ప్రజలు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించే ప్రసిద్ధ క్షేత్రమైన రామపాదాలరేవులోకి ఈవిధంగా మురుగునీరు చేరుతుండడంతో భక్తులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా ఆ దారిలో సంచరించే వారు, రేవులో స్నానాలు చేసేవారు, పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు, భవానీ, అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తులు అందరూ ఈ మురుగునీరు తొక్కుకొంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కరించమని పంచాయతీ అధికార్లకు అనేకసార్లు ఫిర్యాదు చేసినా తాత్కాలిక చర్యలతో సరిపెడుతున్నారు. స్థానికులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 1100కి ఫోన్ చేస ఫిర్యాదులై చేసినా అదేతంతు. దీంతో సమస్యను పరిష్కరింపజేయాలని కోరుతూ జిల్లా కలెక్టరు వార్ని లేఖ ద్వారా కోరినట్లు బిజెపి సీనియర్ నాయకులు ఒంటెద్దు స్వామి ఓ ప్రకటనలో తెలియజేసారు. సమస్యకు సత్వరమే శాశ్వత పరిష్కారం చూపకుంటే నిరాహార దీక్ష చేడతానని పేర్కొన్నారు.



# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో పోలమాంబ దర్శనం

**-ఉత్సవమూర్తులకు ఊంజల సేవ**

**-నేడు పాలమాంబకు సప్త ప్రాకార సేవ**

మక్కువ, జయజయహే

పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , శంబర గ్రామంలో వేంచేసిన శ్రీ పోలమాంబ అమ్మవారు సరన్నవరాత్రి వేడుకల్లో భాగంగాఆరవ రోజు శనివారం నాడు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు శ్రీ పోలమాంబ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు అందించారు. చదురుకుడిలో అంగరంగ వైభోగంగా జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మండప పునః పూజ, లలితా సహస్రనామ స్తోత్రంలు, శ్రీ చక్ర మేరువుకు పంచామృతాభిషేకములు విశేషము గా నిర్వహించారు. సాయింత్రం అమ్మవారి ఉత్సవ మూర్తులకు ఊంజల సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం విశేష హెూమములు జరిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ సిబ్బంది ఉచిత ప్రసాదములు పంపిణీ చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేపట్టారు. 7వ రోజు అయిన షష్టి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సప్త ప్రాకార





సేవ జరుగునని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పోలమాంబ అమ్మవారికి ప్రీతికరమైన వివిధ రకాల పిండి వంటలు, వివిధ రకాల ఫల జాతులు, వివిధ రకాల స్వీట్లు, పంచామృతాలు వగైరాలతో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడి నుండి కావిడిలతో తీసుకొని వేదమంత్రోచ్చారణలతో, భక్తులు జై జై ద్వానాలు మధ్య ఊరేగింపుగా వనం గుడి అమ్మవారు వద్దకు చేరుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి వనం గుడి వద్ద ఏడు పర్యాయములు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి తదుపరి భక్తులు తెచ్చిన వివిధ రకాల పిండి వంటలు వగైరాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం జరుగుతుందన్నారు. తదుపరి ప్రసాదములను భక్తులకు వితరణ చేయుట జరుగునున్నట్టు వివరించారు. ఈ నేపథ్యంలో భక్తులు యావన్మంది ఆదివారం ఉదయం జరగనున్న సప్త ప్రాకార సేవకు తప్పనిసరిగా హాజరై ఊరేగింపులో పాల్గొని శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పాత్రులై అష్టైశ్వర్యంలు, ఆయురారోగ్యములు పొందవలసిందిగా ఆయన కోరుచున్నారు.



# స్వస్థ్ నారీ , స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ కందుల నాగరాజు**

విశాఖపట్నం, జయజయహే:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మహిళలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని ఈ కార్యక్రమాన్ని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అల్లిపురం యూ పి హెచ్ సి లో నిర్వహించిన మెడికల్ క్యాంపును ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేయడం అనే దృఢమైన లక్ష్యంతో 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' ను రూపొందించడం జరిగిందన్నారు. దేశంలోని మహిళలందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఉద్దేశించిన 'స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్' పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2025, సెప్టెంబరు 17న మధ్యప్రదేశ్‌లో ప్రారంభించారన్నారు. అక్టోబరు 2 వరకు సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో సాధారణ ఆరోగ్య పరీక్షలు, గైనకాలజికల్ చెకప్‌లు, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్, స్క్రీనింగ్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మహిళలకు బీపీ, షుగర్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, అనీమియా పరీక్షలు ఉచితంగా చేస్తారని అన్నారు. గైనకాలజిస్టులు, నేత్ర వైద్యులు, దంత వైద్యులు వంటి నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, కౌన్సెలింగ్ అందిస్తారన్నారు. పిల్లలకు టీకాలు వేసి, మదర్-చైల్డ్ ప్రొటెక్షన్ కార్డులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రస్తుతం అల్లిపురం యుపిహెచ్సిలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు 300 మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ఆర్ ఆల్ఫా, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ వంటాకు రవికుమార్, అల్లిపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. నిఖిల్, కందుల కృష్ణ, సిపిఐ బుజ్జి , యాదగిరి శ్రీను , బాబుల్ శ్రీను , కాంద్రేగుల అప్పారావు , వెంకటేశ్వర్లు , జోతి , కుమారి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు

**అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న ప్రభుత్వ విప్**

వేములవాడ టౌన్, జయజయహే

:వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ కార్యాలయం నుండి బతుకమ్మ తెప్ప వరకు నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో పాల్గొని, బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగల కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. గతంలో పట్టణంలో 700 లైట్లను ఏర్పాటు చేస్తే, ఈసారి 900 పైచిలుకు లైట్లతో వేములవాడ మరింత వెలుగుల మేళవింపుతో మెరిసింది. ఏడు రోజులు పాటు జరగడం వేములవాడ బతుకమ్మ ప్రత్యేకతగా నిలుస్తుంది. ఇక్కడికి వచ్చిన కొడళ్లు, పుట్టింటి ఆడబిడ్డలు తమ పూర్వీకుల ఇళ్లలో పండుగ జరుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మను ఆరాధించారు. ప్రకృతి ఆరాధనకు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగలో ప్రజలు బతుకమ్మ పాటలతో కష్టసుఖాలను, ప్రేమా ఆప్యాయతలను పంచుకున్నారు. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# రాత్రి వేళ ఒంటరిగా తిరగొద్దు

**సి ఐ గణేష్**

ధవళేశ్వరం,జయజయహే



తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ పరిసర ప్రాంతాల్లో దాడులు, దోపిడీ లకు పాల్పడే మధ్యప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ డాక్టర్ తిరుగుతోందని .అందువల్ల అర్ధరాత్రి సమయంలో ఇంటి తలుపు కొడితే నిర్ధారించుకుని మాత్రమే తలుపు తీయమని చెప్పారు..ఎవ్వరూ కూడా ఒంటరిగా తిరగొద్దు అన్నారు.ఈ గ్యాంగ్ పగలు రెక్కీ నిర్వహించి,అర్ధరాత్రి దొంగతనం చేస్తారని తెలియచేసారు. ముఖ్యంగా ధవళేశ్వరం,కడియం రాజవోలు ప్రాంతాలలో దొంగతనాలు జరిగే అవకాశముందని చెప్పారు.అందువల్ల ఎవరైనా అనుమానాస్పదం గా కనిపిస్తే 100 నెంబర్ కు కాల్ చేయమని సి ఐ గణేష్ చెప్పారు.ఈమధ్య కాలంలో నల్లజర్ల తణుకు,ప్రత్తిపాడు కావాలి లో ఈ గ్యాంగ్ దొంగతనాలకు పాల్పడిందని చెప్పారు.ప్రజలు అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించారు.

# మక్కువ-సాలూరు రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

**ఇద్దరు మంత్రులు మారిన రోడ్డు పనులు పూర్తి కాలేదు**

**-గత ఆరేళ్లగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న నాయకులకు పట్టదా..!**

**-పవన్ కళ్యాణ్ హామీలు ఇచ్చి ఏడాది దాటుతున్న గిరిజన రోడ్లు పూర్తికాలేదు.?**

**-మంత్రి సంధ్యారాణి జోక్యం చేసుకొని మక్కువ - సాలూరు రోడ్డు పనులు పూర్తి చేయాలి**

**-సిఐటియు నాయకులు కొల్లి గంగు నాయుడు, ఎన్ వై నాయుడు**

**మక్కువ, జయజయహే**




మక్కువ నుండి బాగవలస మీదుగా వెళ్లే సాలూరు రోడ్డును వెంటనే పూర్తి చేయాలని శనివారం నాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మక్కువ మెయిన్ రోడ్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం , సిఐటియు జిల్లా నాయకులు కొల్లి గంగు నాయుడు , ఎన్ వై నాయుడు మాట్లాడుతూ.. సాలూరు నియోజకవర్గం పరిధిలోగల మక్కువ మండలం నుండి ఇద్దరు మంత్రులు మారినప్పటికీ సాలూరు రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు. రోడ్డుపైన పూర్తి కాకపోవడంతో గత ఆరు సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో మక్కువ నుండి సాలూరు వెళ్లే ప్రజలంతా మామిడిపల్లి మీదుగా వెళ్ళవలసి వస్తుందని అన్నారు. సాలూరు మండలం తో పాటు మక్కువ మండలం లో ఉన్న అన్ని



గ్రామాలకు ఈ రోడ్డు చాలా ఉపయోగకరమైనది. ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు పనులు పూర్తి కాకపోవడం దారుణమని వారి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ఏడాది దుగ్గేరు వచ్చినపుడు, దుగ్గేరు , సిరివర రోడ్డు పూర్తి చేస్తామని , మన్యం జిల్లాలో ఉన్న రోడ్లన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి సంవత్సరం దాటుతున్న ఇంతవరకు రోడ్ల పూర్తి కాలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా మక్కువ నుండి భాగువలస మీదిగా వెళ్లే సాలూరు రోడ్డును మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని లేకపోతే ప్రజలందరినీ కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమానికి ముందు మక్కువ తాహాశీల్దార్ కి వినత పత్రము అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## వేద మంత్రాల నడుమ మోదకొండమ్మ ఆలయ సింహద్వారం ఏర్పాటు

**-30 ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ..**

**- ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్**

**కొయ్యూరు, జయజయహే**

మండలంలోని పెదమాకవరం గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయంలో గర్భగుడి సింహద్వారం అమిర్చే కార్యక్రమాన్ని స్థిరవారం శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కృష్ణదేవిపేట కు చెందిన శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్ర వడ్రంగి పనివాళ్ల సంఘం తరపున సామకూర్చిన సింహద్వారాన్ని వేద మంత్రాల నడుమ డివిడి ప్రసాద్ గౌరీ దంపతులతో పాటు పలువురు భవాని మాల ధారణ భక్తులు, వడ్రంగుల సంఘ ప్రతినిధులు పూజా కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రోక్తంగా గర్భగుడి కి అమర్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుమారు 30 మంది గిరిజన ప్రాంత అర్చకులకు ధూప దీప నైవేద్యాలకు వీలుగా పూజా సామాగ్రిని అందజేశారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పలువురు వృద్ధులకు మహిళలకు ప్రసాద్, గౌరీ దంపతుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపర శివకుమార్, ధన్యంరాజు పద్మరాజు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చలు మంగతల్లి, మోదకొండమ్మ తల్లి ఆలయ నిర్మాణ స్థలదాత ర్యాలి.ప్రసాద్, వలసంపేట డీలర్ వెంకటరమణ, మాజీ సర్పంచ్ లోత అప్పలకొండ, కృష్ణంరాజు తదితర పలువురు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వానివి కుటిల రాజకీయాలు

**మాజీ మంత్రులు గుడివాడ, కరణం**

**రాజమహేంద్రవరం, జయజయహే:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కుటిల రాజకీయాలు చేస్తుందని మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఎంపీ మిథున్ రెడ్డి ని ములాఖాత్ ద్వారా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ....రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పదవిలోకి వచ్చిన తరువాత వైఎస్ఆర్సిపి నాయకులపై కావాలని బురద జల్లి తప్పుడు కేసులు పెట్టి, ఫ్యాబ్రికేటెడ్ కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఎవరో నోటిమాటగా చెప్పినా ఒక స్టేట్మెంట్ ని ఆధారంగా చేసుకుని మిధున రెడ్డిని ఇంతకాలం రిమాండ్ లో ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఏ విధమైన ఆధారాలు లేకుండా దక్షపూరితంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం దేశం మొత్తం చూస్తుందన్నారు. ఒక కేసుకు సంబంధించి కనీస ఆధారాలు అంటూ ఉంటాయి కానీ అవి లేకుండా ఇలా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ఐదు సంవత్సరాల నుండి కావలసిన బ్యాంక్ స్టేట్మెంట్స్ పర్సనల్ ఇన్ఫర్మేషన్, లావాదేవీలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎవరైతే ఈ ఆరోపణ చేశారో వారు బయట ఉన్నారు లేనిపోని ఒక బండారు వేసి మిథున్ రెడ్డిని జైలు పాలు చేశారని తెలిపారు. ప్రభుత్వ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. తిరుపతి లడ్డు వివాదం మొదలుకొని ఇప్పుడు బాలకృష్ణ వ్యాకల వరకు డైవర్ట్ చేయడానికి ఇంకెన్ని ఫ్యాబ్రికేటెడ్ కేసులు అరెస్టులు ఉంటాయోనని సందేహం వ్యక్తం చేశారు. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అందకుండా నాయకులు మీద లేనిపోని కేసులు బనాయిస్తూ వారిని టార్గెట్ చేయడమే ఈ దుష్ట ప్రభుత్వ రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్న ప్రజలు ఎప్పుడు బుద్ధి చెప్పాలని ఎదురు చూస్తున్నారని తెలిపారు.మిథున్ రెడ్డికి అండగా మేము ఉన్నామని చెప్పడానికి మూడు జిల్లాల్లో నుండి మేము రావడం జరిగింది. అందరి అభిమానంతో, అండదండలతో నేను ధైర్యంగా ఉన్నానని మిధున రెడ్డి ఉన్నా అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం వైసీపీ నాయకులు మజ్జి శ్రీనివాస్, మాజీ రుడా చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కరుడుకట్టిన అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

**9 లక్షల బంగారం, నగదు స్వాధీనం**

**రాజమహేంద్రవరం, జయజయహే**

రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 56 కేసుల్లో నిందితులుగా ఉన్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఇద్దరు చోరులకు రాజమహేంద్రవరం బొమ్మూరు పోలీసులు అరెస్టు చాకచక్యంగా అరెస్టు చేసి వారి వద్ద పలు కేసుల్లో చోరీ చేసిన బంగారు నగలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. బొమ్మూరు పోలీస్ స్టేషన్ వద్ద శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ ఇన్చార్జ్ డిఎస్పీ ఎస్.భవ్య కిషోర్ ఈ కేసుకి సంబంధించిన వివరాలు వెల్లడిరచారు. ఒరిస్సాకు చెందిన ప్రశాంత్ కుమార్ కరాడ, సాగర్ కుమార్ పండా ఆగస్టు 24వ తేదీన దివాన్ చెరువు డిబిని రాజు టౌన్షిప్లో నివాసం ఉంటున్న క్యానమ్ అన్వేష్ ఇంట్లో చోరీకి పాల్పడ్డారని తెలిపారు. వారిని అత్యంత చాకచక్యంగా సీసీ కెమేరాలు పరిశీలించి నిఘా వేసి అరెస్టు చేసి వారి వద్ద నుంచి 220.966 గ్రాముల బంగారం, 8.25 గ్రాముల ప్లాటీనం, 4 లక్షల 21 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఊర్లకు వెళ్లే ప్రజలు ఖచ్చితంగా పోలీస్ శాఖ కల్పిస్తున్న ఎల్హెచ్ఎంఎస్ సౌకర్యాన్ని వినియోగించుకుని తమకు సహకరించాలని కోరారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన సీఐ పి.కాశీ విశ్వనాధం, ఎస్ఐ ఆర్. మురళీమోహన్, ఇతర సిబ్బందిని ఎస్పీ డి.నరసింహకిశోర్, డిఎస్పీ భవ్యకిషోర్ అభినందించారు.



## యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసకారాదు

**బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్**

**కొయ్యూరు, జయజయహే**

యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిస కాకుండా సత్ప్రవర్తనతో ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సేవా పక్షోత్సవాల్లో భాగంగా శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. 16 నుండి 25 సంవత్సరాల మధ్య యువత ఏ అలవాట్లను అలవర్చుకుంటారో వారి భవిష్యత్తు దానిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల పట్ల గౌరవం భక్తి భావం పెద్దలపట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువతను ఉత్తేజపరిచే విధంగా వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు వాలీబాల్ కిట్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మచ్చలు మంగాతల్లి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ధన్యంరాజు పద్మరాజు(నాని), ఆర్ఎస్ఎస్ ఖండ కార్యకారిణి డివిడి ప్రసాద్, మాజీ సర్పంచ్ అప్పలకొండ తదితర పలువురు పాల్గొన్నారు.

## రేసపువానిపాలెం గ్రామ దేవత శ్రీ భూలోకమాత అమ్మవారు

**శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారం**


**విశాఖపట్నం, జయజయహే**



దేవి శరన్నవరాత్రులలో రేసపువానిపాలెం గ్రామ దేవత అయినటువంటి శ్రీ భూలోక మాత అమ్మవారు ఈ రోజు ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు, . త్రిమూర్తుల కన్నా పూర్వం నుంచే ఉంది కాబట్టి అమ్మను త్రిపుర సుందరీ నామంతో పిలుస్తారు. పంచదశాక్షరి మహామంత్రానికి అధిదేవతగా, శ్రీచక్ర అధిష్టాన దేవతగా శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు తనను ఆశ్రయించిన భక్తులను అనుగ్రహిస్తారు. రేషపువానిపాలెం గ్రామ అధ్యక్షులు బేరి గురునాద్ రెడ్డి ఆధ్వర్యంలో పండుగ వేడుకలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరుపుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

**నక్కపల్లి, జయజయహే:**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని పాటి మీద గ్రామం వద్ద జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచే నిర్వహించబడిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. ఆర్సెలర్ మిట్టల్ నిస్సాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కంపెనీ ప్రతినిధులు తెలిపిన వివరాలపై వైసిపి , టిడీపి , జనసేన, సిపిఎం, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజలు ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు. ప్రజాబిసేకరరణ లో మాట్లాడిన వారిలో అధిక శాతం ప్రజలు స్టీల్ ప్లాంట్ ఏర్పాటుని స్వాగతిస్తున్నామని సభాముఖంగా తెలిపారు. నిర్వాసితులు కొందరికి పూర్తిస్థాయిలో పరిహారం అందలేదని , వారందరికీ పరిహారం త్వరగా ఇవ్వాలని కోరారు. అలాగే భూములు కోల్పోయిన రైతులకు, నిర్వాసితులకు ఆర్ కార్డులు ఇచ్చి, ఉద్యోగాలు కల్పించాలని అలాగే ప్యాకేజీ రూ.25 లక్షలు ఇవ్వాలని కోరారు. అందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు ట్రైనింగ్ ఇచ్చి ఇక్కడ ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకానాధం మాట్లాడుతూ గతంలో తయారు చేసిన రిపోర్టు మార్చాలని సూచించారు. 1టన్నుకి 1 చెట్టు నాటాలి, 33 శాతం బంఫర్ జోన్, గ్రీన్ బెల్ట్ ఉండాలి, 8500 ఎకరాలు ఉంటే తప్ప ఇది సాధ్యం కాదని , భద్రత గురించి రిపోర్ట్ లో పొందుపరచ లేదని వాటన్నింటినీ మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ పోర్ట్ వలన ఏర్పడే కాలుష్యం గురించి తీసుకోబోయే చర్యలు గురించి తెలియజేయాలన్నారు. 7400 మంది నిర్వాసితుల లిస్ట్ పొందుపరచలేదని , సి ఆర్ జెడ్ కీలకం, దానికి సంబంధించిన కేటగిరీని తెలపాలని , ఆరోగ్యానికి సంబంధించి ఆసుపత్రిని పూర్తి స్థాయిలో నిర్మించాలని చేయాలని లోకనాధం తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో వివిధ వర్గాల వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం అని కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. నిర్వాసితులకు బకాయిలు పూర్తి స్థాయిలో పరిహారం అందించామని, రైతులందరూ సానుకూలంగా స్పందించారని, స్టీల్ ఫ్యాక్టరీని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని కలెక్టర్ మీడియా కు వెల్లడించారు. స్థానికులకు ఉద్యోగాలకై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటామని, పర్యావరణం పరిరక్షణకు పూర్తిగా నిబంధనలు పాటించి, కంపెనీ ద్వారా విడుదలయ్యే వ్యర్థాలు ఇంటర్నల్ రీ సైక్లింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రజాబిసేకరరణ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ భారీ బందోబస్తు నిర్వహించారు.

# పచ్చని పంటపొలాలు జోలికొస్తే తిరుగుబాటు





## -గర్జించిన అరణ్య గర్జన ఏజెన్సీ ఆదివాసీ గిరిజనం. జల సమాధి చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు.

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

**అరకులోయ/హుకుంపేట: జయజయహే**

ఆదివాసుల బతుకుల జోలికొస్తే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదనీ హెచ్చరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు. అరకులోయ నియోజకవర్గం హుకుంపేట మండలం బూర్జ గ్రామపంచాయతీ మజ్జివలస గ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేక పోరాటం చేస్తున్నారు. మజ్జివలస గ్రామంలో శనివారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పరిరక్షణ సమితి అధ్యక్షతన పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి గిరిజనులు సుమారు 6 మండలం ఆదివాసులు వ్యతిరేక ఆరణ్య గర్జన మహాసభ ధర్నా ర్యాలీ నిరసన రాస్తారోకో చేశారు. ఈ పోరాటం సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతిలో మనగొంతు వినిపించాలనీ. ఆదివాసుల అనుమతి లేకుండా 1 సెంటు భూమి కూడా తీసుకోరనీ...పచ్చని అడవులు హరిత వనం తయారు చేస్తామని గిరిజనులను జల సమాధి చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు...ప్రభుత్వ నిలకడగలేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు....ప్రజల అనుమతితోనే నిర్మాణం చెయ్యాలనీ.మీరు ఇచ్చే 1,2 రూపాయలు కోసం చెట్లు పుట్టలు నాశనం చేస్తారా..అని?...ప్రజల గర్జన ప్రజల గోస ప్రభుత్వనికి వినబడాలని ఆయన తెలిపారు.అడవితల్లి బాట కాదు అదాని బాట..అని. ప్రజల విలువ ప్రభుత్వానికి తెలియదనీ...ప్రజలను ముంచటానికి అదానీ నవయుగ సంస్థ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నారనీ....పచ్చని అడవితల్లిని పచ్చని పంటపొలాలను నాశనం చెయ్యాటానికి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల అనుమతి లేకుండా పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నారని...యువతకు ఉద్యోగం కోసం జీఓ నెంబర్ 3 పునరుద్ధరణ చెయ్యాలని నేను ప్రశ్నిస్తున్నాననీ ఆయన తెలిపారు....ఎవరి అనుమతితో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తారని....అటవీ సంరక్షణ చట్టం అమలు చెయ్యరనీ...అటవీ గిరిజన చట్టాలను కనుమరుగు చేస్తున్నారనీ వారు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనరస మాట్లాడుతూ అడవి తల్లి దేవతను ముట్టుకుంటే బాణాలు పెట్టీ తగలాలనీ, ఉద్యోగాలు ఇస్తామని మోసం చేస్తారనీ. ఇది ఎవ్వరు నమ్మకూడదని తెలిపారు. పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి గిరిజనులు భూములు ప్రైవేట్ వ్యక్తులు కట్టబెట్టారని అన్నారు. అదానీ, నవయుగ కంపెనీలు గ్రామలో వస్తే తర్మికోటలని ప్రభుత్వనికి హెచ్చరించారు. చివరి వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దొంగ చాటుగా డ్రోన్ కెమెరాతో సర్వే చేసి గిరిజన ప్రజలకు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి జడ్పిటిసి గంగరాజు. బస్కి పంచాయితీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు. లోతేరు పంచాయితీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు. బూర్జ పంచాయతీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్ కుమార్, సర్పంచ్ మోత్తి, ఎంపీటీసీ మజ్జి హరి, సూపర్ సర్పంచ్ బొంజు బాబు, మండల కార్యదర్శి లక్ష్మణరావు, వెంగడ పంచాయితీ మాజీ సర్పంచ్ కొండలరావు, వైస్ సర్పంచ్ లక్ష్మి పరశు రాం, మజ్జి కృష్ణంరాజు మజ్జి రామకృష్ణ, మాజీ సురేష్ కుమార్, విజయ్ కుమార్, మజ్జి భాస్కరరావు, బుజ పంచాయితీ వార్డు మెంబర్లు, మహిళలు, వాలసి, సిపిఎం నాయకులు. ఆదివాసి గిరిజన సంఘం నాయకులు. పంచాయతీ గ్రామ ప్రజలు, వేంకట పంచాయతీ గ్రామ ప్రజలు, యువతి యువకులు నిరుద్యోగులు పాల్గొన్నారు.



# వెలమ కులస్తులు ఐక్యంగా ఉండాలి






## కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్

### వెలమ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**సీతంపేట, జయజయహే**

కొప్పలవెలమ కులస్తులు ఐక్యతగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ పి.వి.జి. కుమార్ పిలుపునిచ్చారు.శనివారం విశాఖపట్నం మురళినగర్ ఫంక్షన్ హాల్‌లో మురళినగర్%-%మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన వెలమ ప్రతిభా పురస్కారాల ప్రదాన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి.వి.జి. కుమార్, వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాథం, బీజేపీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు, జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు, సంఘం గౌరవ అధ్యక్షుడు బోకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 33 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 నగదు, సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేశారు.వీరిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు



సాధించిన 23 మంది, ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన 9 మంది విద్యార్థులు ఉ న్నారు.డీఎస్సీలో ఫిజిక్స్‌లో ప్రథమ ర్యాంకు సాధించిన లాలం పద్మ, అంగవైకల్యం ఉన్నప్పటికీ డీఎస్సీలో అద్భుత ప్రతిభ కనబరిచి, ఉద్యోగానికి ఎంపికైన జామి సింహాచల నాయుడు లను సత్కరించారు.పురస్కార గ్రహీతలను అభినందిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగితే వెలమ కుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అతిథులు అభిప్రాయపడ్డారు.

# నల్ల బురద చెడు వాసనతో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతం





**అనకాపల్లి జయజయహే**

అనకాపల్లి స్థానిక బస్టాండ్ లో గత కొన్ని ఏళ్లుగా ఆర్టిసి కాంప్లెక్స్ లో సులభ కాంప్లెక్స్ వర్షం వస్తే వర్షపు నీరు అన్ని కలగలిపే ఆర్టీసీ కాంప్లెక్స్ చెడు వాసన తో ప్రయాణికులు ఉండలేని పరిస్థితి తో తయారైంది. దీనిపై ఎన్నిసార్లు మీడియాలో ప్రచురితమైన అధికారులు మాత్రం సరైన స్పందన లేదు తూతూ మంత్రంగా ఏదో పని చేస్తున్నారు తాత్కాలికంగా దానికి పరిష్కారం నీరు పోయే మార్గం కూడా ఆర్టీసీ డిపో అధికారులు చూడటం లేదు మరి ఎందుచేతనో అర్థం కావటం లేదు. నిత్యం కొన్ని వేలమంది అటు విద్యార్థులు స్థానిక వివిధ మండల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు. ఈ మధ్య తుఫాన్ లు రావడం తో వర్షాలు ఎక్కువగా పడుతున్నాయి ఆ వర్షానికి మరింత బురద మయంగా భయంకరంగా నీరు నిలబడే ప్రయాణికులు కూడా నడిచే వెళ్లే పరిస్థితి ఉండదేమో? ఇప్పటికే పడుతున్న వర్షాలకు ఆ ప్రాంతం అంతా జలమయ్యాయి దోమలు బాగా వృద్ధి చెందుతున్నాయి చుట్టుపక్కల షాపులు వారు దోమలతో చెడు వాసన తోనాన్న యాతనలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు, షాపులో వాళ్ళు అదే డిపోలో ఉన్న షాపులు వాళ్ళు కోరారు.



## పిఠాపురం పాదగాయక్షేత్రాన్ని సందర్శించిన

# ఐజి అశోక్ కుమార్

### వేదమంత్రాలతో సన్నాయి మేళాలతో ఘన స్వాగతం పలికిన ఈవో కాట్నంశ్రీనివాస్

**పిఠాపురం, జయజయహే**

ఐజి, ఎస్పీ బిందుమాధవ్, ఎ ఎస్పీ దేవరాజ్‌లకు శేష వస్త్రాలతో సత్కరించి, ఆలయ విశిష్టతను వివరించిన ఈవో కాకినాడ జిల్లా: దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకుని ఐజి అశోక్ కుమార్ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఏ ఎస్ పి దేవరాజు పాటిల్‌లతో వెళ్లి, పిఠాపురం శ్రీ పాదగయా క్షేత్రాన్ని శనివారం సందర్శించారు. ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారిని సాదరంగా సన్నాయి మేళం తో ఆలయ ప్రధాన అర్చకులతోఘన స్వాగతం పలికి శేష వస్త్రాలతో సత్కరించారు.అనంతరం శక్తి పీఠం శ్రీ పురిహుతికాఅమ్మవారిని,శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీపాద వల్లభుడుని, శ్రీ దత్రేయ స్వామివారిని ఐజి, ఎస్పీ, ఎ ఎస్పీ దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ఈవో పాద గయా క్షేత్ర విశిష్ట తను వారికీ వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు , దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# కురుబల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి : తాడేపల్లి, జయజయహే**

కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవంద్రప్ప, ఆ సామాజిక వర్గీయులు శనివారం కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కురుబలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని, ఎంపీలుగా ఇద్దరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించారని తెలిపారు. కేబినెట్ లో కూడా బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ బాధ్యతలు కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు అప్పగించారని తెలిపారు. ఈ పదవుల కేటాయింపే కురుబలపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కురుబల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురబ సంక్షేమ సంఘ ప్రతినిధులు బెల్లెరెడ్డి ప్రసాద్, కార్యదర్శి మేజారి సదాశివ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడే వారికి వైసీపీలో గుర్తింపు

### - వాసుపల్లికి గజమాలతో సత్కరించిన సన్యాసిరావు

### - అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ స్పందించాలి

### - మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్

**విశాఖపట్నం, జయజయహే**

ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే వారికి వైసీపీ అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. స్టేట్ బూత్ వింగ్ సెక్రెటరీ గా 38వ వార్డు మాజీ వార్డ్ ప్రెసిడెంట్ శంఖాబత్తుల సన్యాసిరావు నియమితులైన సందర్భంగా ఆసీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిసి గజమాలతో సత్కరించారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒంటెద్దు పోకడితో రాక్షస పాలన చేస్తోందన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో అన్నయ్య చిరంజీవిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కనీసం పవన్ కళ్యాణ్ నోరు మెదపలేకపోయారన్నారు. నెత్తికి కళ్ళద్దాలు పెట్టుకొని షర్టు బటన్ తీసి రౌడీలా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినీ అవమానిస్తూ మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే ప్రజలే బాలకృష్ణకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని గుర్తుంచుకోవాలన్నారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు అండదండగా ఆపద్బాంధవుడిగా నిలిచిన తమ నేత వాసుపల్లి గణేష్ కుమార్ ప్రోత్సాహంలో పార్టీ పెద్దలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైసీపీ అధికారంలో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, 38వి వార్డ్ యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు (బుడ్డి), వార్డ్ మహిళా ప్రెసిడెంట్ సారిపిల్లి అరుణ, చిన్ని కృష్ణ,వల్లి శ్రీను, చేపల రాజు,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,వార్డ్ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ టూరిజం హోం స్టే పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం

**పాడేరు, జయజయహే**



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కార్యక్రమానికి హాజరైన మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఏపీ టీడీసీ చైర్మన్ బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు, టూరిజం పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ టూరిజం హెూం స్టే పోర్టల్ ను ప్రారంభించిన సీఎం బాపట్ల లోని గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్ గా ప్రారంభించిన సీఎం, హెూం స్టే ప్రాజెక్టులకు సంబధించి అల్లూరి జిల్లాలో గిరిజనులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా నుండి కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, అనంతగిరి మండలం, లుంగపర్తి పంచాయతీ, మెట్టవలస గ్రామంలో ప్రవాహం అనే హెూమ్ స్టే నిర్మించిన మామిడి రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమరు ప్రమోట్ చేసిన అరకు కాఫీ మంచి ప్రముఖ్యత పొంది అరకు టూరిజం బ్రాండ్గా నిలిచిందన్నారు. జిల్లాలో 2000 బ్రేడ్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ట్రైబల్ హెూమ్ స్టేస్ 150 హెూమ్ స్టేస్ టూరిజం డిపార్ట్మెంట్ పిఎం జుగా మినిస్టర్ అఫ్ టూరిజం నుండి అలాగే 595 హెూమ్ స్టేస్ సెర్ప్, పంచాయతీ రాజ్ తో కలిపి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 5 క్యారమాన్ స్టేషన్స్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్సిస్టింగ్ హెూమ్ స్టే ఎకో సిస్టం ప్రమోట్ చేయడానికి టూరిజం డిపార్ట్మెంట్ అనుసంధానంలో ఇక్కడ ఉంటున్న ఆపరేటర్స్ కి ఆ కెపాసిటీ బిల్డింగ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే చిరుధాన్యాలు ఉత్పత్తులు పర్యాటకులకు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండలం, లుంగపర్తి పంచాయతీ, మెట్టవలస గ్రామంలో ప్రవాహం అనే హెూమ్ స్టే నిర్మించిన మామిడి రాజు మాట్లాడుతూ 7 సంవత్సరాలనుండి పలువురు పర్యాటకులకు మా ప్రాంత గిరిజనుల సంస్కృతి, సంప్రదాయం వివరించడంతో పాటు చిరుధాన్యాలు వంటలు, చికెన్ తయారు చేసి అందుబాటులో ఉంచి ఇక్కడి రుచులు పరిచయం చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీరు నిర్మించిన హెూమ్ స్టే కు ఎంత ఖర్చు అయింది అని అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్, సింగపూర్ కు మించిన మంచి ప్రాంతం మన్యం అని, హాస్పిటాలిటీ అభివృద్ధి చేయాలని మరింత మందికి ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించు కోవాలని పలువురికి ఆదర్శనంగా నిలవాలని హితావు పలికారు.



# బంగారం పేటలో ఎనిమిదవ పోషణ మహా కార్యక్రమం

**అనంతగిరి, జయజయహే**

ఎనిమిదవ పోషణ మహా వారోత్సవాలులో భాగంగా అనంతగిరి మండలంలోని కాశీపట్నం సెక్టర్ పరిధిలో గల బంగారం పేట అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టర్ సూపర్వైజర్ షకీలా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ....పోషణ్ మహా వారోత్సవాలు,వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.తల్లులు, పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిన పౌష్టికాహారమైన బాలమృతం, గుడ్లు, పాలు వంటి వాటి గురించి తల్లులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఎలాంటి పౌష్టికాహారం తీసుకుంటే ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందో తెలియజేశారు.గర్భిణిలు ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు.పిండి వంటలు ప్రదర్శనలను పరిశీలించారు. చిన్నారులకు ఆటపాటలతో బోధించాలన్నారు. గర్భిణీలకు, తల్లులకు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అండగా ఉంటా యని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రి బాబు పుష్పానందం, సెక్టర్ సూపర్వైజర్ షకీలా అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# లొల్లలో చెట్టు పట్టా లబ్ధిదారుల ఇబ్బందులు

**ఆత్రేయపురం,జయజయహే**

లొల్ల గ్రామంలో చెట్టు పట్టా లబ్ధిదారులు ఇరిగేషన్ శాఖ యంత్రాంగం నిర్లక్ష్యం, ఆధిపత్య కులాల రైతుల అడ్డంకుల వల్ల ఇబ్బందులు పడుతున్నారని మానవ హక్కుల వేదిక ఆరోపించింది. 1987–88లో చెట్టు పట్టా పథకం కింద ఎనిమిది మంది లబ్ధిదారుల కుటుంబాలకు కాలవ గట్టు వద్ద కొబ్బరి చెట్లు పెంచుకోవడానికి స్థలాలు కేటాయించగా, స్థానిక రైతులు ఆ స్థలాలను ఆక్రమించి పాకలు, రేకు షెడ్డులు నిర్మించుకున్నారని లబ్ధిదారులు వాపోయారు. పలుమార్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ రాజకీయ, కులపరమైన ఒత్తిళ్లతో ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వద్ద కూడా ఫిర్యాదు చేసినా స్పందన లేకపోయిందని బాధపడ్డారు.లబ్ధిదారులలో దిగుమర్తి రాజారావు, దువ్వ స్వామయ్య, గాలింకి నాగేశ్వరరావు, గాలింకి సుబ్బారావు, సవరపు యేసేబు, రాయి నాగేశ్, పసలి సత్తయ్య, తానింక అమృతరావు కుటుంబాలు ఉన్నారు. వీరికి ఆ చెట్లను సంరక్షించుకోవడం, ఫలసాయం పొందడం చట్టబద్ధ హక్కు అని మానవ హక్కుల వేదిక గుర్తు చేసింది. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శనం పాల్గొన్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకొని పట్టా హక్కులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జాగృతి సిద్ధిఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ 6వ ప్రాతినిధ్య మహాజనసభ

**చోడవరం, జయజయహే**



చోడవరం మండలం లక్ష్మీపురం, అడ్డూరు గ్రామాల్లో శనివారం సిద్ధిఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ 6 వ సర్వసభ్య మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి సంస్థ మార్గదర్శకులు రైతు కంపెనీల వ్యవస్థాపకులు స్వర్గీయ కందర్ప రామకృష్ణ 60 వ జయంతి వేడుకలను కూడా సిద్ధి ఫల కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రైతుల స్ఫూర్తికి నిదర్శనంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రాంగణంలో స్వర్గీయ కందర్ప రామకృష్ణ విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలతో సత్కరించారు.తదుపరి ఆయన సుదీర్ఘ ప్రయాణంలో చేసిన కార్యక్రమాల గురించి సభలో సభ్యులకు తెలియజేశారు. అనంతరం కంపెనీ చైర్మన్ చేతుల మీదుగా ఆరవ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. కంపెనీ సీఈఓ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలు, వివిధ 5కార్యక్రమాల గురించి సభలో సభ్యులకు వివరించడం జరిగింది, అలాగే రైతుల స్మార్ట్ బిజినెస్ కార్డు (ఆర్.కార్ట్) ను పాలకవర్గ సభ్యులు, అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆర్.కార్ట్. రైతులకు ఎలా ఆర్థికంగా ఉపయోగపడుతుందో వివరించారు, అధికారులు, పాలకవర్గ ప్రసంగం, సభ్యుల ఎన్నిక ను జరిపారు. స్వర్గీయ కందర్ప రామకృష్ణల్లో మహెూన్నత ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని సభలో సభ్యులందరూ తీర్మానించుకున్నారు.

# పేట్రేగి పోతున్న ఇసుక మాపియాపై ఉక్కుపాదం

**విచ్చలవిడిగా ఆరుకులో ఇసుక నిలువలు.**

**అక్రమ ఇసుక నిలువలను సాహించేది లేదు:-**
**తహసీల్దార్ త్రివేణి**

**డుంబ్రిగూడ, జయజయహే :**



అల్లూరి జిల్లా, డుంబ్రి గూడ మండల కేంద్రంలో ఎటువంటి అనుమతులు పొందకుండా ఇసుక నిలువలు చేసి విక్రయిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని డుంబ్రిగూడ మండల తహసీల్దార్ త్రివేణి అన్నారు. మండలంలోని అరకు సంత గ్రామంలోని ఓ ప్రాంతంలో ఇసుక నిల్వలు చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ శనివారం ఇసుక నిల్వ ప్రాంతాలను పరిశీలన సమీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అరకు సంత గ్రామములోని ఓ ప్రాంతంలో ఇసుక నిల్వ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తాహ సిల్దార్ నిలువ ఇసుకపై ఆరా తీశారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ నిల్వలను అరికట్టే యోచనలో దాడులు నిర్వహించిన తహసీల్దార్ నిలువ ఇసుకపై ప్రత్యేక విచారణ జరపాలని మండల గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ స్థానిక విలేకరులకు ప్రకటనలో తెలిపారు. అక్రమ నిలువ ఇసుకను ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ భవన నిర్మాణాలకు వినియోగించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించినట్టు ఆమె పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ భవిష్యత్తులో అనుమతులు పొందకుండా ఇసుక నిల్వలు చేపడితే సహించేది లేదని ఈ నేపథ్యంలో రవాణా వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహన యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకోక తప్పదని తాహ సిల్దార్ చెప్పారు. అక్రమ ఇసుక నిలువ ఏడు యూనిట్లు ఉన్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు,వీఆర్వో,వీఆర్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన భూములకు ప్రత్యామ్నాయ
# భూములు ఇవ్వాల్సిందే

**భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్**

**పాడేరు,జయజయహే**



పోలవరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. నేటికీ చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉత్పన్నం అయితే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు. ప్రతీ వారానికి పనిలో పురోగతి కావాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు అనువుగా ఉన్న భూములు మాత్రమే గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడిఏ పిఓ బచ్చు స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పి ఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో "స్వస్థ - నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యాక్రమం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టి విశ్వేశ్వర నాయుడు**

**పాడేరు, జయజయహే**



పాడేరు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదేశాల తో డి హేమలత, ప్రిన్సిపల్ – వైద్యకళాశాల / సూపరింటెండెంట్ – జి.జి.హెచ్ పాడేరు వారి ఆధ్వర్యంలో తేది 29.09.2025 సోమవారం ఉదయం గం. 09:00 నుండి సాయంత్రం 04:00 వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో "స్వస్థ – నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యాక్రమం సందర్భంగా "ఉచిత మెగా వైద్య శిభిరం" నిర్వహించబడునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర రావు నాయుడు తెలియజేసారు. ఈ ఉచిత మెగా వైద్య శిభిరానికి గౌరవ అరుకు పార్లమెంట్ సభ్యులు గుమ్మ తనుజా రాణి, పాడేరు శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజు, ఇన్ చార్జ్ నియోజక వర్గ సభ్యులు గిడ్డి ఈశ్వరి, సర్పంచ్ కే ఉ షా రాణి, పాడేరు యం.పి.పి సొనారి రత్నలమ్మ మరియు జిల్లా కలెక్టర్ ఏ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, ప్రాజెక్ట్ అధికారి ఐ.టి.డి.ఏ పాడేరు కుమారి తిరుమణి శ్రీ పూజ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర రావు నాయుడు తెలియజేసారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబం కొరకు అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ (రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్) నిర్వహించుట, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు పోషణ అభియాన్, టోల్ ఫ్రీ నంబర్ (సలహా కోసం తీసుకోవాలి), తల్లి బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేయబడునని కావున తేది 29.09.2025 నిర్వహించు ఈ వైద్య శిభిరానికి హాజరై ఆరోగ్య పరిక్షలు చేసుకొని చికిత్సలు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.



# పీఎం జన్మన్ ఇళ్ల లబ్ధిదారులకు బకాయిలు చెల్లించాలి

**-బిజెపి అల్లూరి జిల్లా కార్యదర్శి రామచంద్ర**

**అరకులోయ, జయజయహే**

అల్లూరి జిల్లా అరకు వేలి మండలం కొత్తబల్లుగూడ పంచాయితీ సిమిలిగూడ గ్రామంలో. రాష్ట్ర ప్రభుత్వం పీఎం జన్మన్ ఇళ్ల లబ్ధిదారులకు ఇస్తామన్నా లక్ష రూపాయలు త్వరిత గతిన ఇవ్వాలని బిజెపి అల్లూరి జిల్లా కార్యదర్శి రామ చంద్ర అన్నారు. లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ఇప్పటికే ఇల్లు నిర్మించు కోవాలనే తపన తో తమకు ఇస్తున్న 239000/రూపాయలు చాలదాని చాలా మంది లబ్ధిదారులు అప్పులు చేసి ఆందోళనలో ఉన్న సమయం లో రాష్ట్ర ప్రభుత్వం లక్ష అదనంగా ఇస్తా మనడంతో లబ్ధిదారులు చాలా సంతోషించరన్నారు. కాని లక్ష రూపాయలు ఇవ్వడంలో చాలా ఆలస్యం అవుతుంది అని .త్వరగా వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి అన్నారు.

# విద్యార్థులకు రూ.2 వేల స్కాలర్‌షిప్



## ఏటీసీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

### సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

### ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు

### యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు

### వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు

### స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు

### మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింపచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు- నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు- స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:





తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ఉధృతంగా మూసీ



### పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక

### గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద

### మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

### ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ూత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.



## కోర్టుల జోక్యం వద్దనుకుంటే ఎన్నికలు

# వాయిదా వేసుకోండి

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

బిసీలకు 42 శాతం రిజర్వేషన్ జీఓ పై దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. ఎన్నికల ప్రక్రియలో కోర్టు జోక్యం చేసుకోకూడదంటే ఎన్నికలు వాయిదా వేయాలని, హడావుడిగా జీఓ జారీ చేసి నోటిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. గవర్నర్ వద్ద సంబంధిత బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీఓలు ఎలా జారీ చేశారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సమయం కోరడంతో విచారణను వచ్చే నెల 8 తేదీకి వాయిదా వేసిన హైకోర్టు, ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినా విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది. జీఓ చెల్లుబాటు కాదనే అభిప్రాయంతో, నోటిఫికేషన్ జారీ చేస్తే కోర్టు వివాదాల్లో ఇరుక్కుంటుందని, స్టే వస్తే ఎన్నికలు ఆగిపోతాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న బిసి కోటాను 42 శాతంకు పెంచే బిల్లులను అసెంబ్లీలో ఆమోదించారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ బిసి కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42 శాతం బిసి కోటా నిర్ణయించినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. స్థానిక ఎన్నికలకు కోర్టు పెట్టిన గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. అందుకే నోటిఫికేషన్ ఇవ్వాలన్న ఉద్దేశంతో శుక్రవారం జీవో జారీ చేశారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. ఆదివారం నోటిపికేషన్ జారీ చేయాలని అనుకున్నారు. కానీ కోర్టు చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండో దశలో గ్రామ పంచాయతీలు జరపాలని కసరత్తు చేశారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఎస్ఈసీ ప్రకటించింది.




# కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల

### ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాల

### రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ ప్రభుత్వం బాకీ పడిందన్న కేటీఆర్

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ : హరీశ్

రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజినీకాంత్ లా,అధికారంలోకి వచ్చాక గజినీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.

### బాకీ కార్డులో ఏమున్నాయంటే

మహిళలకు రూ.2,500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బీఆర్ఎస్ నేతలు ఈ బాకీ కార్డులో ఆరోపించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చోడవరం జనసేన రాజు





**చోడవరం, జయజయహే**

విజయరామరాజుపేట, వడ్డాది గ్రామాల వద్ద గల శిధిలం అయిన వంతెలను ఆనుకుని ఉన్న కాజ్వేలను వెంటనే పటిష్ట పరచాలనీ, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు మండిపడ్డారు. శనివారం విజయరామరాజుపేట గ్రామం వద్ద గల తాచేరు నది ప్రవాహంలో పడి గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు ఆడారి రోహిత్ , అలాగే వడ్డాది గ్రామానికి చెందిన రైతు కాళ్ళ సుబ్బారావు చనిపోవడం జరిగింది. వారి కుటుంబాలను చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వడ్డాది గ్రామానికి చెందిన జనసేన పార్టీకి అభిమాని అయిన రైతు కాళ్ళ సుబ్బారావు భార్యని వారి కుటుంబసభ్యులను రాజు ఓదార్చారు. అలాగే విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఆడారి గోపి కుమారుడు ఆడారి రోహిత్ ఎనిమిదవ తరగతి చదువుతూ దురదృష్టశాత్తు నదిలో పడి చనిపోవడం పోవడం తీవ్ర బాధాకరమని వారి తల్లిదండ్రులను ఓదార్చుతూ తాను మానసికంగా చాలా వేదనకు గురగుతున్నాని అంటూ రాజు కన్నీళ్ల పర్యంతం అయ్యారు. రోహిత్ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ రెండు కుటుంబాలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టి తీసుకువెళ్లి వారికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని రాజు తెలియజేశారు.తదుపరి విజయరామరాజుపేట వద్ద ధ్వంసమైన కాజ్వే ని రాజు పార్టీ నాయకులుతో కలసి పరిశీలించారు. అక్కడ ప్రజలు తాముఎదుర్కొంటున్న బాధలను రాజుతో మొరపెట్టుకున్నారు.

తదుపరి రాజు మీడియాతో మాట్లాడుతూ ఈ కాజ్వే ధ్వంసం అవడం వల్ల చోడవరం నుంచి వడ్డాది, నర్సీపట్నంకు ప్రయాణ సౌకర్యం పూర్తిగా ఆగిపోవడంతో పాటు ఏజెన్సీ జిల్లా కేంద్రం అయిన పాడేరుకు వెళ్లడానికి కూడా ప్రయాణికులకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందని కేవలం 20 మీటర్ల రహదారి శిధిలం అవడం వలన 20 కిలోమీటర్లు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇరుకైన రోడ్ల గుండా ప్రయాణిస్తూ ప్రయాణికులు పడుతున్న పడుతున్న బాధలు వర్ణనాతీతమని ఈ రోడ్డును తక్షణమే నిర్మించమని పలుమార్లు అడుగుతున్నా స్పందించని అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎప్పుడు అధికారులని అడుగుతున్నా రకరకాల కారణాలు చెప్పడం జరుగుతుంది కానీ ఈ సమస్యని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం లేదని ఈరోజు ఇక్కడ ఇద్దరు చనిపోవడం తనని తీవ్రంగా మానసిక వేదనకు గురి చేస్తుందని చనిపోయిన చిన్నారి బాలుడు కుటుంబాన్ని చూస్తే ఇంత కష్టం ఏ కుటుంబానికి రాకూడదని, వ్యక్తిగతంగా తాను చాలా మనోవేదనకు గురవుతున్నానని అన్నారు.సత్వరమే ఈ రోడ్డుని నిర్మించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఈ రోడ్డును నిర్మిస్తామని ఆయన అధికారులకు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాడి సూరి నాగేశ్వరరావు , దొండ సాయి సయ్యపరెడ్డి నవీన్, ఎడ్ల రామ్మూర్తి , కర్రి తమ్ముడు నాయుడు , తుమ్మపాల రమేష్, చింతల కిషోర్, బలిజ మహారాజు , నాలం వరహాల బాబు , బెజవాడ వాసు , తదితరులు పాల్గొన్నారు.

# అద్వాన్న రహదారులుపై అధికారులు, పాలకుల బాధ్యతారాహిత్యం

## రోడ్లు భవనాల శాఖ చీఫ్ సెక్రటరీకు నోటీసులు జారీ చేసిన కోర్టు

**చోడవరం, జయజయహే**



చోడవరం – నర్సీపట్నం బి.ఎన్. ప్రదాన రహదారి విషయం పై శనివారం అధికారులు ఇచ్చిన వాంగ్మూలం తో 9వ ఆదనపు జిల్లా కోర్టు, అధికారులు నిర్లక్ష్య వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీ రోడ్లు భవనాలు శాఖ చీఫ్ సెక్రటరీ కు కోర్టు నోటీసులు జారీ చేస్తూ ఈ కేసును నవంబర్ 15కు వాయిదా వేసింది. ఆర్క్, ఫోరం ఫర్ బెటర్ చోడవరం, మండల వికలాంగుల సంక్షేమం సంఘం, న్యాయవాదులు ఆధ్వర్యం లో చేస్తున్న న్యాయపోరాటం అందరికీ తెలిసిన విషయమే. అధికారులు, పాలకులు,కాంట్రాక్టర్ అలసత్వం ... నిర్లక్ష్యం వెరశి విజయరామరాజు పేట కాజ్ వే వద్ద 8 వ తరగతి చదువు తున్న అడారి రోహిత్ (13), వడ్డాది గ్రామానికి చెందిన సుబ్బారావు అనే రైతు తాచేరు నదిలో కొట్టుకుపోయి దుర్మరణం పాలయ్యారు.ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజుతో సహా ప్రతి వ్యక్తి గుండెని కలిచివేసింది.కంట తడిపెట్టించింది. ఈ నేపద్యంలో చోడవరం ఎంఎల్ఏ అధ్వాన్న రోడ్లు విషయమై అసెంబ్లీ లో ప్రస్తావించడం,జన సేన నాయకులు నియోజక వర్గం ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు... మరణించిన బాధిత కుటుంబాలని పరామర్శించడం ... వారి ప్రతి ప్రయత్నం ఉద్యమానికి ఉతం ఇస్తుంది అనడం లో సందేహం లేదు. ఈ పరిస్థితుల్లో చోడవరం జిల్లా కోర్టు లో అధికారులు శనివారం హాజరవడం జరిగింది. ఎప్పటిలానే వర్షాలు వల్ల రోడ్డు వెయ్యలేకపోయాం .నెలరోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణమే నేరుగా ప్రారంభిచేస్తాం అని అధికారులు చెప్పడంతో ఒకింత అసహనం., ఆవేశం..ఆవేదన చోటుచేసుకున్నాయి. అధికారుల, కాంట్రాక్టర్ నిర్వాకం ... పాలకుల భాధ్యత రాహిత్యంతో.. అద్వాన్న రోడ్లు నిర్మాణం లో అధికారుల వాంగ్మూలంతో 9వ అదనపు జిల్లా జడ్జి సీరియస్ తో ఏ.పి. రోడ్లు భవనాలు శాఖ చీఫ్ సెక్రటరీ ని కూడా ప్రతివాధులు గా చేర్చి నోటీసులు ఇవ్వడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. లక్షల మంది తరపున బాధిత కుటుంబాల తరపున, నష్టపోయిన వ్యాపారులు, వాహన దారులు తరపున, విద్యార్థులు ఉద్యోగులు ఉపాధ్యాయులు తదితరులు తరపున కోర్టు తీర్పుకు ప్రజా సంఘాలు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కేసును హై కోర్టు లో కూడా వేయడానికి ప్రజా సంఘాలు ముందుకు వచ్చాయిని,కాజ్ వే నిర్మాణం లేకపోవడం వల్ల చనిపోయిన బాధిత వ్యక్తుల కుటుంబాల తరపున మరో ప్రి లిటిగేషన్ కేసు..ప్రజాసంఘాలు వెయ్యడానికి ముందుకు వచ్చాయిని ఈ సందర్భంగా న్యాయవాది డేవిడ్, ఆర్కు ప్రతినిధి డిఎస్ ప్రసాదు విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

# రైల్వే ఉన్నత అధికారులతో చర్చిస్తాం





## అందరికీ న్యాయం చేస్తాం

## టిడిపి అరకు ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర

**అరకులోయ:, జయజయహే**

రైల్వే రిక్వెస్ట్ స్టాఫ్ వల్ల గృహాలు కోల్పోనున్న బాధితులందరికీ న్యాయం చేస్తామని టిడిపి అరకు ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర హామీ ఇచ్చారు. అరకులో రైల్వే రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు కోసం అధికారులు సర్వే జరిపారు. ఈ నేపథ్యంలో రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఉన్న గృహాల వారు సియ్యారి దొన్ను దొర వద్దకు వచ్చి కలిసి తమ సమస్యలను విన్నవించారు. రైల్వే రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాదని కాకపోతే దాని వలన తాము ఇళ్ళను కోల్పోతామని ఉపాధి కూడా కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని దొన్ను దొర కు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు. టిడిపి నాయకులతో కలిసి రైల్వే రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి ఆందోళన కారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ. ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రైల్వే రిక్వెస్ట్ స్టాప్ అనేది అవసరమని దానితోపాటు ఆ స్టాప్ ఏర్పాటు చేయడం ద్వారా ఇళ్ళను కోల్పోనున్న వారికి కూడా న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులు ఉంటుందన్నారు. ఈ రెండు విషయాలను పరిగణలోకి తీసుకొని ఉన్నతాధికారులతో చర్చించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.





# దుర్గామాత మండపాలను దర్శించిన మన్యాల శ్రీనివాస్

**విశాఖపట్నం, జయజయహే**

విశాఖ దక్షిణ నియోజకవర్గం 29 వ వార్డులో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ సెంచరీ క్లబ్ వంకల వీధి శ్రీ వరసిద్ధి వినాయక మరియు షిరిడి సాయిబాబా మందిరం వద్ద బమ్మిడి భార్గవ్ మరియు నక్కిల్ల రాజేష్ ఏర్పాటుచేసిన శ్రీ దుర్గామాత మండపంలో అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు మరియు శ్రీ అమ్మవారికి సారె ఊరేగింపు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ తో పాటు నక్కిల్ల నర్సింగ్ కూడా పాల్గొన్నా ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అనేది హిందూ ధార్మిక సాంప్రదాయంలో చాలా ప్రముఖమైన పండుగ అని ఈ విశిష్ట సాంప్రదాయాలు, ఆచారాలు నవరాత్రిని శక్తి ఆరాధన, సానుకూల మార్పులకు, సామాజిక ఐక్యతకు, ఆధ్యాత్మిక పురోగతికి వేదికగా మారుతుందని తెలిపారు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్న ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులందరిని కలిసికట్టుగా చూడటం చాలా ఆనందంగా ఉందని శ్రీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఇంతటి చక్కటి కార్యక్రమాలు నిర్వహించే ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి శ్రేణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన స్టీల్ ప్లాంట్‌కు ప్రజాభిప్రాయ సేకరణ

**నక్కపల్లి, జయజయహే**

నక్కపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్టీల్ ప్లాంట్ అధికారులు పొల్యూషన్ కంట్రోల్ చేసే విషయంలో ఏవైతే ప్రమాణాలు ఉపయోగిస్తామని సభాముఖంగా చెప్పారో అవి తూచా తప్పకుండా శాశ్వతంగా ఆచరించాలని ఈ ప్రాంత రైతాంగం అంతా ప్రాజెక్టుకి సహకరించినందుకు తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు ఆర్సెలర్ మిట్టల్ నిఫాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని న మాజీ ఎంపీటీసీ గింజల జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని మా ప్రాంతానికి కూటమి ప్రభుత్వ పెద్దల సహకారంతో మరియు స్థానిక శాసన సభ్యురాలు హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ మంజూరైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కల్పించుటకు గాను జిల్లా మేజిస్ట్రేట్గా మరియు కంపెనీ యాజమాన్యంతో కలిసి ప్రభుత్వ పెద్దల సమక్షంలోనూ హోం మంత్రి సమక్షంలోనూ రాతపూర్వకంగా ఈ ప్రాంత భూములు కోల్పోయిన ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు ఆర్ కార్డులు ఏర్పాటు చేయాలని కోరినారు తదుపరి మా డిఎల్ పురం గ్రామంలో సర్వే నంబరు 83 లో సుమారు 150 ఎకరముల విస్తీర్ణం గల గోబంద కలదు అందులో పశువులు మేపుకునే రైతులు మత్స్యకారులు దళితులు లబ్ధి పొందుతున్నారు శీతాకాలంలోనూ వేసవికాలంలోనూ ఎక్కడున్నా పశుసంపద అంతా బ్రతుకుటకు ఆధారంగా ఉన్నది మా గ్రామం రెవెన్యూ పుట్టపడుతున్న దగ్గర నుంచి కూడా సదరు భూమిని బంధిగా నిర్ణయించి పశుపక్షాదులు జీవించుటకు అనుకూలంగా ఉన్నదని సదరు భూమిని ఏ విధంగానూ డిస్టర్బ్ చేయకుండా అలాగే ఉంచాము కానీ ఇప్పుడు ఇండస్ట్రీస్ కొరకు వాటర్ స్టోరేజ్ గా ఏర్పాటుచేసి అందుకు వాడుటకు అనుకూలంగా సన్నాహాలు చేస్తున్నారని తెలిసి ఈరోజు సదరు ప్రజాభిప్రాయ శాఖలో కలెక్టర్ దృష్టికి మాజీ ఎంపీటీసీ గింజల తీసుకుని వచ్చి అక్కడ ఉన్నటువంటి పశుపక్షాదులకు ఆధారంగా జీవనాధారంగా ఉన్నటువంటి సదరు భూమిని అలాగే ఉంచవలసిందిగా కోరడమైనది మరియు డిఎల్ పురం గ్రామంలో ఉన్నటువంటి పలు భూములకు పరిహారం త్వరితగతిన చెల్లించుటకు తగు సహాయం చేయవలసిందిగా కోరినారు ఇంకా రైతుల సమస్యలను సంబంధించి కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# టేస్టీ.. హెల్తీ.. కర్బూజా స్మూతీ

**డ్రై ఫ్రూట్స్ తినడానికి ఎంత టేస్టీగా ఉంటాయో.. వీటి వల్ల బెనిఫిట్స్ కూడా అన్నీ ఉంటాయి. వీటిని స్మూతీలా చేసుకుని తీసుకుంటే బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. ఈ ఫ్లేవర్‌ని కూడా చాలా మంది ఇష్టపడతారు. ఇది ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఎన్నో లాభాలని అందిస్తుంది. మరి దీనిని ఎలా చేయాలి. తాగడం వల్ల ఏయే లాభాలో తెలుసుకోండి.**

**కావాల్సిన పదార్థాలు..**

**పండిన అరటిపండు 1**
1 కప్పు పాలు
2 టేబుల్ స్పూన్ల ఆల్మండ్ బటర్
1 టేబుల్ స్పూన్ తేనె
గుప్పెడు డ్రై ఫ్రూట్స్
కొన్ని ఐస్‌క్యూబ్స్

**ఖర్బూజా స్మూతీ..**

**తయారీ విధానం..**
ముందుగా అరటిపండు తొక్కని తీసి చిన్న ముక్కలుగా కట్ చేయండి.
ఇందులో పాలు, ఆల్మండ్ బటర్, తేనె, డ్రై ఫ్రూట్స్, ఇష్టమనుకుంటే ఐస్‌క్యూబ్స్ వేసి బ్లెండ్ చేయండి.
దీనిని మంచి టెక్చర్ వచ్చేవరకూ బ్లెండ్ చేయండి.
దీనిని ఓ గ్లాస్‌లో వేసి పై నుంచి డ్రైఫ్రూట్స్ తురుముని వేసి ఎంజాయ్ చేయడమే.

**దీని వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.**
గట్ హెల్త్..
ఈ స్మూతీలో హై ఫైబర్ ఉంటుంది. దీంతో మీకు డైజెషన్ ప్రాబ్లమ్స్ దూరమవుతాయి. బ్లోటింగ్, అసిడిటీ, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.
ఇమ్యూనిటీ..
ఈ డ్రై ఫ్రూట్స్‌లో నేచురల్ షుగర్స్ ఉంటాయి. అవే ఫ్రక్టోస్. అదే విధంగా విటమిన్స్, మినరల్స్ అన్నీ కూడా ఇన్‌స్టంట్‌గా శక్తిని అందిస్తాయి. అదే విధంగా ఇవి మీ ఇమ్యూనిటీనీ పెంచుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ మీకు ఎలాంటి ఆరోగ్యా సమస్యలు రాకుండా కాపాడతాయి.

**బరువు తగ్గడం..**
ఈ స్మూతీని తాగడం వల్ల మన టేస్ట్ బడ్స్ సాటిస్‌ఫై అవుతాయి. దీంతో ఎక్కువగా తినరు. హెల్దీ వెయిట్‌ని మెంటెయిన్ చేయొచ్చు. ఇందులో ఎండుద్రాక్ష, ఖర్జూరాలు, ఆప్రికాట్స్ ఉంటాయి. ఇవన్నీ ఎక్కువగా తియ్యగా ఉంటాయి. దీంతో పంచదార కలపాల్సిన అవసరం లేదు. ఇందులో ఫైబరీ కంటెంట్ ఉంటుంది. దీని వల్ల చాలా సమయం వరకూ కడుపు నిండుగా ఉంటుంది. ఆకలి అవ్వదు. వీటిని తీసుకోవడం వల్ల క్రేవింగ్స్ కూడా కంట్రోల్ అవుతాయి. దీనిని తీసుకోవడం వల్ల వెయిట్‌లాస్‌కి హెల్ప్ అవుతుంది. మీరు వీటిని తీసుకున్నప్పుడు కేలరీలని కూడా గుర్తుంచుకోవాలి. ఇందులోని హెల్దీ ఫ్యాట్స్ మీ బరువుని తగ్గిస్తాయి.

**బ్రెయిన్ హెల్త్..**
ఈ స్మూతీనిని తీసుకోవడం వల్ల బ్రెయిన్ హెల్త్ కూడా మెరుగవుతంది. ఈ నట్స్‌లో ఎక్కువగా ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా బ్రెయిన్ హెల్త్‌ని కాపాడతాయి. ఇన్ని లాభాలున్న స్మూతీని మీరు కచ్చితంగా ట్రై చేయండి.

# మందార పువ్వుల టీతో.. ఆరోగ్యకర ప్రయోజనాలు



హైబిస్కస్ టీ.. దీనిని రోసెల్లే టీ లేదా సోర్రెల్ టీ అని కూడా పిలుస్తారు. అదేనండి మన తెలుగు భాషలో మందార పువ్వుల టీ. ఇది మందార పువ్వు ఎండిన రేకుల నుండి తయారు చేయబడిన ఒక ప్రసిద్ధ మూలికా పానీయం. ఇది పుల్లని, రిఫ్రెష్ రుచిని కలిగి ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి ఇష్టమైన పానీయంగా మారుతుంది. దాని రుచికరంతో పాటు, మందార టీ అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మరి వాటి వివరాలు ఒకసారి చూస్తే..

**యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి:**
మందార టీ ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి దాని అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే హానికరమైన అణువులు. మందార టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గించవచ్చు.

**రక్తపోటును తగ్గిస్తుంది:**
మందార టీ రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. ఇది శరీరానికి అదనపు సోడియం, నీటిని విసర్జించడానికి సహాయపడుతుంది. రక్త పరిమాణాన్ని తగ్గించడం ద్వారా మందార టీ ధమనుల గోడలపై ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. తద్వారా రక్తపోటు, ఇతర హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**బరువు తగ్గడానికి సహాయపడుతుంది:**
హైబిస్కస్ టీ బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామ దినచర్యకు గొప్ప అదనంగా ఉంటుంది. అదనంగా, మందార టీ లక్షణాలు ఉబ్బరం, నీటిని నిలుపుకోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా మీరు సన్నగా కనిపిస్తారు. మంచి అనుభూతి చెందుతారు.

**జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:**
మందార టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. మందార టీ దాని శోథ నిరోధక లక్షణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఇది జీర్ణ వ్యవస్థను ఉపశమనం చేయడానికి మరియు అసౌకర్యాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:**
మందార టీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇవి అంటువ్యాధులు, వ్యాధులతో పోరాడటానికి బాధ్యత వహిస్తాయి. మందార టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఏడాది పొడవునా మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# గులాబ్ జామూన్ పౌడర్‌తో కేక్



చాలా మందికి గులాబ్ జామ్స్ అంటే చాలా ఇష్టం. ఒక దాని తర్వాత మరొకటి లాగించేస్తారు. గులాబ్ జామ్స్ ఐస్ క్రీమ్స్‌తో తిన్నా చాలా రుచిగా ఉంటాయి. ఇలా గులాబ్ జామ్స్ అంటే చాలా మందికి ఇష్టం.

గులాబ్ జామ్స్ తయారు చేసే పొడితో మనం కేక్ కూడా తయారు చేసుకోవచ్చు. అది కూడా ఎగ్ లేకుండా. ఎగ్ లేకుండా చేసే కేక్ ఎప్పుడైనా సరే తినవచ్చు. గులాబ్ జామ్స్‌తో తయారు చేసే కేక్ కూడా చాలా రుచిగా ఉంటుంది. సింపుల్‌గా కూడా చేసుకోవచ్చు. మరి గులాబ్ జామ్స్ పౌడర్‌తో చేసే కేక్ ఎలా తయారు చేస్తారు? దీనికి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**గులాబ్ జామ్ కేక్‌కి కావాల్సిన పదార్థాలు:**
గులాబ్ జామ్ పౌడర్, మైదా, చక్కెర, పెరుగు, నెయ్యి, పాలు వెనీలా ఎసెన్స్, రోజ్ ఎసెన్స్, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, కుంకుమ పువ్వు, యాలకుల పొడి.

**గులాబ్ జామ్ కేక్ తయారీ విధానం:**
ముందుగా పంచదారను మిక్సీలో వేసి పౌడర్‌లా చేసుకోవాలి. ఆ తర్వాత అర కప్పు పెరుగు పంచదార పొడిలో వేసుకోవాలి. ఇందులో పావు కప్పు నెయ్యి వేయాలి. ఈ మూడు ఉండలు లేకుండా.. బాగా కలిసి పోయేలా బీట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇందులో పాలు కూడా పోసి మళ్లీ మిక్స్ చేసుకోవాలి. ఇప్పుడు గులాబ్ జామ్ పౌడర్, మైదా తీసుకుని రెండింటినీ జల్లించుకోవాలి. ఇప్పుడు ఈ చల్లించుకున్న పొడిని కూడా పంచదార మిశ్రమంలో వేసి మరోసారి బాగా బీట్ చేసుకోవాలి. మొత్తం అన్నీ చక్కగా మిక్స్ అయిపోవాలి. అప్పుడే కేక్ చక్కగా పొంగి, మెత్తగా వస్తుంది. ఆ నెక్స్ట్ రోజ్ ఎసెన్స్, వెనిలా ఎసెన్స్, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, యాలకుల పొడి కూడా మళ్లీ మిక్స్ చేసుకోవాలి.

ఇప్పుడు కేక మౌల్డ్ తీసుకుని.. నెయ్యి లేదా బటర్ రాసుకోవచ్చు. అందులోనే ఒక స్పూన్ మైదా పిండి చల్లించి.. మౌల్డ్ ని కోట్ చేయాలి. ఇప్పుడు కేక్ మిశ్రమాన్ని మౌల్డ్‌ల వేసి.. ఓవెన్‌లో 170 డిగ్రీల ప్రీ హీట్‌లో 40 నిమిషాలు కుక్ చేసుకోవాలి. కేక్ అయిపోయిన తర్వాత తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మళ్లీ కొద్దిగా పంచదార తీసుకుని స్టవ్ మీద పెట్టి.. కరగనివ్వాలి. ఇందులో కొద్దిగా కుంకుమ వ్వు వేసుకోవాలి. పంచదార బాగా కరిగాక.. ఈ సిరప్‌ని కేక్‌పై వేయాలి. అంతే ఎంతో రుచిగా ఉండే గులాబ్ జామ్ పౌడర్ కేక్ సిద్ధం. ఇది పిల్లలకు ఖచ్చితంగా నచ్చుతుంది.

# జుట్టు ఎక్కువగా రాలుతోందా?

హెయిర్ ఫాల్. నూటికి 90 శాతం మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఇది ఒకటి. చిన్న, పెద్ద తేడా లేదు. మూడుపదుల వయసైనా నిండకుండానే జుట్టు రాలిపోయి.. బట్టతల అవుతుంది. పట్టణాలు, మెట్రో సిటీల్లో ఉండే వారికైతే ఈ సమస్య అధికంగా ఉంటోంది. జుట్టురాలడం తగ్గాలని రకరకాల షాంపూలు, నూనెలు వాడుతుంటారు. వాటి వల్ల హెయిర్ ఫాల్ మరింత పెరుగుతుందే తప్ప ఫలితం
ఉండదు. చాలామంది.. మేం చిన్న పిల్లలుగా ఉన్నపుడు మా జుట్టు చాలా బాగుండేది. ఇప్పుడేమో కొత్తమీర కట్టలాగా తయారైందని వాపోతుంటారు. తేడా ఏంటంటే.. అప్పుడు అంతా అమ్మ చేసిన వంట తినేవారు. ఇప్పుడేమో ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీలు, పిజ్జాలు, బర్గర్లు, కేక్‌లు, వగైరా ఆహారాలు తింటున్నారు. వాటిలో వాడే హైలీ ఫ్యాటెడ్ కంటెంట్ శరీరానికి ఏ మాత్రం మంచిది కాదు. బయట మార్కెట్లో దొరికే షాంపూలకు బదులుగా కుంకుడుకాయలు వాడటం అలవాటు చేసుకోండి. అలాగే కెమికల్స్‌తో తయారు చేసిన సీరమ్ కు బదులుగా మీ ఇంట్లోనే హెయిర్ సీరమ్ తయారు చేసుకుని వాడండి. జుట్టు ఆరోగ్యంగా, షైనీగా ఉండటంతో పాటు రాలడం తగ్గి.. పెరుగుతుంది.

**హెయిర్ ఫాల్ ను తగ్గించే సీరమ్**

**తయారీకి కావలసిన పదార్థాలు**

నీరు -1 గ్లాసు
బియ్యం -1 టీ స్పూన్
అవిసె గింజలు -1 టీ స్పూన్
మెంతులు -1 టీ స్పూన్
కరివేపాకు -10-12 ఆకులు

**తయారీ విధానం**
స్టవ్ పై ఒక గిన్నెను పెట్టుకుని అందులో గ్లాస్ నీరు పోయాలి. ఇప్పుడు పైన చెప్పిన పదార్థాలను ఆ క్వాంటిటీలో ఒక్కొక్కటిగా వేసి.. 5 నిమిషాల పాటు మరిగించుకోవాలి. ఈ నీటిని వడకట్టుకుని 1 టీ స్పూన్ కొబ్బరినూనెను వేసి కలుపుకోవాలి. అంతే హెయిర్ ఫాల్ కంట్రోల్ సీరమ్ రెడీ. ఈ సీరమ్ ను డ్రై హెయిర్ పై అప్లై చేసుకుని అలాగే ఉంచుకోవాలి. మీకు నచ్చకపోతే ఆరిపోయాక వాష్ చేసుకోవచ్చు. ఇలా వారానికి 2 సార్లు చొప్పున చేస్తే.. హెయిర్ ఫాల్ క్రమంగా తగ్గి.. జుట్టు పెరుగుతుంది.






For a pure tomorrow... జయహో

# శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ





అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.



# తుదిదశకు ది రాజాసాబ్ చిత్రీకరణ

## 1న ట్రైలర్ విడుదల చేసే ఛాన్స్

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు- సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ-వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు- బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ-జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# గాడ్ ఆఫ్ ఫియర్... దేవర-2పై అధికారిక ప్రకటన

యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.

# ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు



కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.



# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

## కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1,
BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com